ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జనవరి 13, 2026 | సంపుటి - 22 | సంచిక 112 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

అక్రమార్కుల భరతం పడతాం

## కబ్జాలపై ఉక్కుపాదం



2

హైదరాబాద్, నినాదం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రిగారు శంకుస్థాపన చేశారు.

### పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

- రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!



- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'
- తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు
- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి
- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. నగదు పురస్కారం

### గరీబోడిది కూలగొట్టు..

## బలిసినోడికి సెల్లార్ కట్టు !

- ఎమ్మెల్యే కనుసన్నల్లో ఎన్నో అవినీతి సెల్లార్లు
- యథేచ్ఛగా మున్సిపల్ స్థలాలు కబ్జా
- అమలుకు నోచుకోని 30 ఫీట్ల నిబంధన

ఐదేళ్ల అవినీతి అధ్యాయం4



జగిత్యాల ప్రతినిధి, జనవరి 12 (నినాదం):

జగిత్యాల మున్సిపల్ పట్టణం జంబి గద్దె ప్రాంతంలో 20 ఏళ్ల కింద నిర్మించుకున్న ఓ పెంకుటిల్లు గోడ ఒక ఫీట్ ముందుకు జరిగిందని మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంగా గోడ కూల గొట్టి నిజాయితీ చాటుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా 30 ఫీట్ల రోడ్డు పక్కన సెల్లార్తో నిర్మించిన ప్రైవేటు ఆసుపత్రికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తారు. ఏంటి దౌర్భాగ్యం..? 2016 అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం 30 ఫీట్ల రోడ్డు నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. 30 ఫీట్ల రోడ్డు సైడ్ బహుళ అంతస్తుల భవనాలు సెల్లార్ ల తో. నిర్మించుకోవాలంటే

▸▸తరువాయి 2లో..

### చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

- ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి
- అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్, నినాదం:

వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండిరగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

2

### అబద్దపు హామీల అధికారానికి రెండేళ్లు



- ఎరువుల ఇవ్వలేని వాడు... ఏం ఉద్దరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

2

# జిల్లాల పునర్విభజనపై కమిటీ



రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు

తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.

### అశాస్త్రీయంగా జిల్లాల విభజన

- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్,జనవరి 12(నినాదం):

గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడిరచారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## దివ్యాంగులకు మానవీయకోణంలో సహకారం

- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్




హైదరాబాద్,జనవరి 12(నినాదం):

దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.

▸▸తరువాయి 2లో..

### పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధాని చేయమంటారా

ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

### పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పని దినాలను 125కి పెంచామన్నారు.

## జెండా మార్చగానే సరిపోదు.. ఆలోచన మారాలి

- ఐదేళ్లలో 16 మంది కమిషనర్లుమారడం దేశ చరిత్రలో లేదు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



12

జగిత్యాల ప్రతినిధి, జనవరి 12 (నినాదం):

గడిచిన ఐదేళ్లలో జగిత్యాల మున్సిపాలిటీ 16 మంది మున్సిపల్ కమిషనర్లను మార్చారని ఇందులో ఎనిమిది మంది జైలు పాలు కావడం దేశ చరిత్రలోనే లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్లో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకర మన్నారు. జగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సివిల్ సూట్ ద్వారా పరిష్కరించుకోండి



### నల్లమలసాగర్ ఇష్యూపై సుప్రీం తీర్పు

- సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ
- సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ, నినాదం:

నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడిరచింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన

▸▸తరువాయి 2లో..

### భారత్ మాకు నిజమైన భాగస్వామి

- నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే
- అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

6



భారత్`అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

- ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న
- నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం
- అధికారుల తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు

### అద్భుత రాజధాని నిర్మించి చూపుతాం

- అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు
- వృధా జలాలు వాడుకుంటే తప్పేంటి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు



5 అమరావతి

# జిల్లాల పునర్విభజనపై కమిటీ

మొదటిపేజీ తరువాయి

ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారధులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండిరగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.



## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడిరచారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సూట్ ద్వారా పరిష్కరించుకోండి..

మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

మహబూబ్‌నగర్,నినాదం:

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువులే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండె ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిండ్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్లున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని ప్లలెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, ప్లలె ప్రగతి కార్యక్రమాల కింద.. ప్లలె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి ప్లలె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, ప్లలె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసిండ్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, వోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండిరగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ :

సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

# గరీబోడిది కూలగొట్టు.. బలిసినోడికి సెల్లార్ కట్టు!

మున్సిపల్ నిబంధనల ప్రకారం 15 ఫీట్లు సేంట్ బ్యాక్ జరగడమే కాకుండా కనీసం 300 నుంచి 500 గజాల స్థలాన్ని ఆ యజమాని కలిగి ఉండాలి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించిన ప్రైవేటు ఆసుపత్రులలో 90% నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినవే మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. గరీబోడి గోడకు ఒక నీతి.. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్మాణానికి మరో నీతి, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే అయినా ఇలా ప్రవర్తిస్తారా..? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో 15 ఫీట్ల రోడ్డు పక్కన సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేకి ఎంత ఇస్తారో తెలియదు గానీ వార్డ్ కౌన్సిలర్‌కు 50 నుంచి లక్ష వరకు చెల్లించుకోవాలట. జగిత్యాల పట్టణం నిండా ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన అనేక అక్రమ కట్టడాలు ఈరోజు ఎమ్మెల్యే పనితీరును ప్రశ్నిస్తున్నాయి. పట్టణంలోని సార్గమ్మ గల్లి నుంచి వేణుగోపాల స్వామి గుడి కస్తూరి రాజనర్సయ్య రోడ్లో అనేక కొత్త భవనాలు 20 ఫీట్ల రోడ్డు నిబంధనను కూడా పాటించకుండా ఇదేచ్ఛంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు అడ్డు చెప్పకపోవడం విశేషం. కూలగొట్టిన ఇంటికి తిరిగి మున్సిపల్ అనుమతి తీసుకోవాలనే నిబంధనను పూర్తిగా తుంగలో తొక్కి నిర్మాణాలు జరుగుతున్నాయి. బైపాస్ రోడ్డు కరీంనగర్ నుంచి గొల్లపల్లి ధర్మపురి పైపు వెళ్లే రోడ్డులో సెట్ బ్యాక్ లేకుండ



బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ పర్మిషన్లకు మధ్యవర్తిత్వం వహిస్తున్నది ఎవరు..? వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టాలంటే ఎమ్మెల్యే అనుమతి మ్యాండేటరీ అయినప్పుడు ఏదేచ్ఛంగా అక్రమ నిర్మాణాలు చేసుకోవాలంటే ఎవరి పర్మిషన్ అవసరం.? ఎవరి అనుమతితో ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పట్టణ పౌరులు ప్రశ్నిస్తున్నారు. తహశీల్ చౌరస్తా నుంచి మార్కెట్ రోడ్డు కు వెళ్లే దారిని పూర్తిగా మూసేశారు. టవర్ నుంచి గంజి రోడ్డుకు 40 ఫీట్ల రోడ్డు ఉండాలి. ఇప్పుడు 20 ఫీట్ల కూడా లేదు. ఇదే టవర్ సర్కిల్ నుంచి తీన్ ఖని రోడ్డు 30 ఫీట్లు కూడా లేదు. జీవో 86 ప్రకారం 40 ఫీట్లు ఉండాలి కరీంనగర్ రోడ్డు నుంచి ఎల్ జి రామ్ లాడ్జి వరకు 100 ఫీట్ల రోడ్డు ఉండాలి. కరీంనగర్ నిజాంబాద్ నుంచి ప్రతిరోజు 970 ఆర్టిసి బస్సులు కొత్త బస్టాండుకు వెళ్తుంటే వస్తుంటాయి. ఇంత బిజీగా ఉన్న ఈ రోడ్డులో పూర్తిగా రోడ్డును. ఆక్రమించి దుకాణాలు వెలిశాయి. మున్సిపల్ స్థలాల్లో తిష్ట వేసి 30 ఫీట్ల రోడ్డు కూడా లేకుండా చేశారు . ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కంటి వైద్య నిపుణులు. ప్రతిరోజు ఇదే రోడ్డు గుండా వెళ్తుంటారు వస్తుంటారు. దృష్టిలోపమని పట్టణ ప్రజలు ఎవరు అనుకోరు. ఐదేళ్లు అనధికారిక ఎమ్మెల్యే గత ఏడేళ్ల నుంచి అధికారిక ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇవన్నీ సరి చేయగల సత్తా ఉంది. మనకెందుకులే అని నిర్లక్ష్యం కూడా ఉందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే పరివారంలో కొందరు మున్సిపల్ స్థలాలను కబ్జా చేసి అద్దెలు వసూలు చేస్తున్నట్లు తీవ్రమైన విమర్శలు ఉన్నాయి ఈ మధ్యనే విద్యానగర్ లో 20 ఫీట్ల రోడ్డు పక్కన స్టేట్ బ్యాంక్ లేకుండా నిర్మించుకుంటున్న రెండు ఇండ్లకు ఇద్దరు ప్రజా ప్రతినిధులు పోటీ పడి కొబ్బరికాయ కొట్టడం అనేక విమర్శలకు దారి తీసింది. 1986లో అప్పటి మంత్రి రాజేష్ గౌడ్ తీసుకొచ్చిన మాస్టర్ ప్లాన్ జీవోలను ఇప్పటికి కూడా మున్సిపల్ చైర్ పర్సన్ లు అధికారులు అమలు చేయకపోవడం గమనార్హం. మున్సిపల్ పట్టణంలో జరుగుతున్న అక్రమాలు రాసుకుంటూ పోతే పుస్తకం .. తీస్తే సినిమా అవుతోంది.

## పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా

హైదరాబాద్, నినాదం:

వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త



ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ`జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడిరచారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## యూరియా వాడకం తగ్గించండి

- ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది - రైతులకు మంత్రి తుమ్మల సూచన- డ్రోన్ స్ప్రేన్రు ప్రారంభించిన మంత్రి

ఖమ్మం, నినాదం :

పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినయోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడిరచారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు.

# అక్రమార్కుల భరతం పడతాం - కబ్జాలపై ఉక్కుపాదం



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు.

మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజక వర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి – నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా – సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

**అబ్బురపరిచిన సృజనాత్మకత**

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విజేతలకు 'నగదు' కానుకలు**

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మి ప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 13 జనవరి 2026

## వందేళ్ల సీపీఐ పోరాటాల, ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని
- రఘునాథపాలెం మండలం నుండి సీపీఐలో చేరికలు
- పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన కునంనేని



**ఖమ్మం,జనవరి 12(నినాదం):**
వందేళ్ల సీపీఐ పోరాటాల, ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం అన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని.సాంబశివరావు పిలుపునిచ్చారు.స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంత్ రావు,జిల్లా కార్యదర్శి దండి.సురేష్ గార్ల సమక్షంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని.సాంబశివరావు రఘునాథపాలెం మండలం పుటన్ తండా గ్రామానికి చెందిన బానోత్.నాగేశ్వరరావు, కోయచలక గ్రామానికి చెందిన తేరగొర్ల.మధు,జంగాల.మధు, ధరిపతి.చందు,మల్లప.మహేష్,కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన సత్తి.రాములు పలు కుటుంబాలు వివిధ పార్టీల వారికి సీపీఐ ఎర్రజెండా కప్పి పార్టీలోకి సాధరంగ ఆహ్వానించి పార్టీలో చేర్పించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కునంనేని మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల కాలంలో అన్ని వర్గాల సమస్యలపై నిత్యం పోరాడిందని,పోరాటాల, ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం అన్ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి , రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర.బాబు,జిల్లా నాయకులు చింతల.రమేష్,మండల నాయకులు చీనా,షేక్.ఖజాబీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ జనవరి 12(నినాదం):**
మిర్యాలగూడ పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పులిమేడు ఆశ్రమం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులిమేడు ఆశ్రమం ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాల అవరణలలో పేదలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు దుస్తువులను ఎమ్మెల్యే తో తులాబారం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమం స్వాముల, భక్తులు ప్రముఖ సామాజిక వేత్త గుడిపాటి నవీన్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్స్ దేశిది శేఖర్ రెడ్డి, పాతూరి ప్రసాద్, కె.నాగలక్ష్మి, చిలుకూరు బాలు, ఇంచార్జులు జి. జానకిరాంరెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య, అమృతరెడ్డి, బూడిద సైదులు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలు అర్థరహితం

-గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది
-పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ,జనవరి (నినాదం):**
గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం బాధితులకు అండగా ఉంటున్నారని అటువంటి వారిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి బాధితుల దగ్గరికి వెళ్లి వారికి భరోసా కల్పించారాని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 375 మంది బాధితుల పక్షాన కోర్టులో పోరాటం చేస్తామని తెలిపారు. మల్లయ్య ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చొరవతో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 100 పడకల ఆసుపత్రి, విశ్వవిద్యాలయాలు, రైతులకు లిఫ్టులు వంటి అభివృద్ధి పనులతో రాష్ట్రంలోనే కోదాడ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యడవల్లి బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ విజయవంతం : సర్పంచ్ జటంగి సరిత కృష్ణ



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 12 ( నినాదం) :**
నూతనకల్ మండలం యడవల్లి గ్రామసభ విజయవంతమైందని సర్పంచ్ జటంగి సరిత కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు, వీధిదీపాలు, డ్రైనేజీ ,నీటి పారుదల వంటి పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందని అన్నారు. అధికారుల సమన్వయంతో గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూలక్ష్మి వెంకన్న గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు ముచ్చటగా జరుపుకునే పండుగ సంక్రాంతి

**జనవరి 14భోగి ,15న మకర సంక్రాంతి పండగ సంధర్భంగా..**



సంక్రాంతి పండుగ వచ్చింది .సంబరాలు తెచ్చింది.సంక్రాంతి అనగానే ఆనందాల పండుగ .మూడు రోజుల ముచ్చటగా జరుపుకునే తెలుగు వారి పెద్ద పండగ. సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దానిని మకర సంక్రమణం అంటారు.ఈ సంక్రమణమే సంక్రాంతి. పిల్ల,పాపలు,పెద్దలు ఒక చోట కలిసి మెలిసి జరుపుకుంటున్న పండుగ.రక రకాల వంటలు, నోరూరించే తీపి పదార్థాలు చేసుకుని ఆరగించే ముగ్గుల పండుగ.ప్రతీ ఇంటి ముందు సంక్రాంతి ముగ్గు స్వాగతం పలుకుతూ డూ డూ బసవన్నల మేళతాళాలతో,హరిదాసు కీర్తనలతో పసంధుగా జరుపుకుంటున్న పండుగగా గుర్తింపు వుంది.ఎక్కువగా తెలంగాణా రాష్ట్రం కన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఇష్టం గా జరుపుకుంటున్న పండుగగా అభివర్ణించవచ్చు.మన జీవితాలలో కమ్ముకొన్న చీకట్లను తరిమికొట్టి, చేదు జ్ఞాపకాలకు చరమగీతం పాడి కొంగొత్త,తీయటి అనుభూతులను పట్టుకువచ్చే సంక్రాంతికి నీరజనాలు.ఉమ్మడి తెలుగు ప్రజానీకం యావత్తుకు,ప్రతి ఇంటిల్లిపాదికి ముఖ్యంగా హిందూ సోదరులకు,సోదరీమణులకు సంక్రాంతి పండుగ అంటే అది ఒక అంతులేని అనుభూతూలను, సరికొత్త,తీయటి అనుభవాలను తెచ్చిపెట్టె పండుగ చెప్పవచ్చు. అయితే అనాదిగా మన పూర్వీకుల కాలం నుంచి ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులు అంటే బోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగలు గా జరుపుకోవడం ఒక అనవాయితీగా వస్తున్నది. మొదటగా బోగి పండుగను గతంలో ఎదురైనా చేదు అనుభవాలను,ఓటములను, అవహేళనలను,అలాగే మన ఇంట్లో వున్న పాత వస్తువులను, వ్యర్థ పదార్థాలను బోగి మంటల్లో వేస్తే ఇక రాబోయేది అంతా మంచి కాలమే అని భావిస్తారు. ఇక రెండవ రోజు అంటే మకర సంక్రాంతి ప్రతి ఇంటివారు తమ తమ అల్లుళ్లను ఇంటికి పిలిచి మర్యాదలు చేయడం, ప్రతి ఇంటికి హరిదాసు వచ్చి హరినామ స్మరణ చేయడం ఆయా ఇంటి వారు తమ శక్తి మేర ఇచ్చే కాయో, ఫలమో స్వీకరించడం, ఇక గంగిరెద్దు వాళ్ళు వచ్చి వాటిని ఆడిస్తూ రైతులు పండించిన పంటలకు సంబంధించి కొత్త బియ్యమో,ఏదేని ధాన్యం ను వారి స్వగృహం నుంచి పట్టుకెళ్లడం,పిల్లలు పతంగులను ఎగుర వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారశీగా,సాంప్రదాయశీగా వస్తున్నది. ఇక మూడవ రోజు విషయానికి వస్తే ఇది ప్రత్యేకంగా రైతు సోదరులకు సంబందించిన పండుగ కనుమ,ఎందుకంటే సంవత్సరశీ యావత్తు తమతో పాటు తమ వ్యవసాయ క్షేత్రంలో ధాన్యం పండటానికి ఎంతో కృషి చేసినపశుపక్షాదులను,వృషభాలను మరియు పసులకు,వృషభాలకు ఆశ్రయశీ కల్పించిన పశుశాలను అత్యంత పరిశుభ్రంగా కడిగి వాటికీ కుంకుమ బొట్టు పెట్టి మరీ రైతు సోదరులంతా వాటికీ కృతజ్ఞత తెలియజేయడం ఒక గొప్ప విషయంగా, విశేషంగా చెప్పవచ్చు.ఇంకా చెప్పుకుంటూ పోతే ఈ సంక్రాంతి పండుగ యొక్క ముఖ్యం అర్థం ఒక్క మాటలో చెప్పాలంటే గతాన్ని పాతి పెట్టి, గతంలో తెలిసో తెలియకో చేసిన పొరపాట్లకు మరోసారి తావివ్వకుండా ఒక్క గొప్ప మార్పుకు ఆహ్వానం పలుకుతూ, సరికొత్త నూతన వెలుగు జిలుగులు ప్రసరింప జేసే, విరజిమ్మే ఈ సంక్రాంతికి నీరాజనాలు పట్టడం. ఏదిఏమైనా ఇంతకాలం ప్రజానీకం జీవితాలలో కమ్ముకున్న కారుచీకట్లు అన్ని తొలగిపోయి వారి విలువైన జీవితాలు ముఖ్యంగా సామాన్య ప్రజలు వారి వారి పిల్లాపాపలతో సుఖ, సంతోషాలతో ఏ లోటు లేకుండా వర్ధిల్లేలా చేయాల్సిన గురుతరబాధ్యత ఈ సంక్రాంతి సందర్బంగా అందరి మీద వుంది. . ఏమైనా ఈ ప్రత్యేక 2026 లో సంవత్సరం మన తెలంగాణ లో ప్రభుత్వ పాలన బాగా సాగిపోయి ప్రతిఒక్క ప్రజానీకం జీవితాలు ఒక వెలుగు వెలగాలని ఈ సంక్రాంతి పర్వదినాన మనమంతా ఆత్మీయ పూర్వకంగా కోరుకుందాం.ఈ సందర్బంగా ఉమ్మడి తెలుగుప్రజానీకం యావత్తుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం మన యొక్క విధిగా, కర్తవ్యంగా మనమంతా భావిద్దాం .ఈ పండుగను సంతోషం గా జరుపుకుంధాం. ఆనంధముగా జరుపుకుందాం.

**-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు..9848445134.**

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్





-బోదన్ నగల దుకాణంలో చోరీ కేసు చేధన
-ఇద్దరు దొంగలు అరెస్ట్ . . . పరారీలో మరో ఇద్దరు
-వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం) :** ఏటీఎంలను, బంగారం షాప్ లను దోచుకుంటున్న నలుగురు అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ బోధన్ పట్టణంలో గత ఏడాది డిసెంబర్ 21న రాత్రి సమయంలో రెండు బంగారు షాప్ లను షట్టర్ తాళాలు పగులగొట్టి బంగారం వెండి నగలను దోచుకున్న కేసును చేయించినట్లు తెలిపారు. ఈనెల 11న రాత్రి బోధన్ బైపాస్ రోడ్డులో గల అచన్ పల్లి వద్ద బోధన్ పట్టణ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా మోటార్ సైకిల్ పై ఇద్దరు అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ఉమ్రికి చెందిన లక్ష్మణ్ సింగ్ బవురీ, ప్రేమ్ సింగ్ ధారం సింగ్ కిచ్చి లుగా గుర్తించారు. వారిద్దరు సాగర్ సింగ్, మహ్మద్ షేక్ తో కలిసి నలుగురు ముఠాగా ఏర్పడి 2024 నుంచి ఎటిఎంలు, బంగారు దుఖానాలు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. తొలుత నిజామాబాద్ జిల్లా రెంజల్ లో, తర్వాత మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఉమర్ ఖేడ్ లో, నిజామాబాద్ జిల్లా రుద్రూర్, నిర్మల్ జిల్లా కుబీర్, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వాట్ లో చోరీకి పాల్పడ్డారు. లక్ష్మణ్ సింగ్ బవురీ, ప్రేమ్ సింగ్ ధారం సింగ్ కిచ్చి లుగా పట్టుబడగా సాగర్ సింగ్, మహ్మద్ షేక్ లు పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రెండు బైకులు, 14 తులాల బంగారు నగలు, 6 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల వద్ద బంగారం కొనుగోలు చేసిన నాందేడ్ జిల్లా ముత్కేడ్ కు చెందిన బంగారు ఆభరణాల తయారీదారు లక్ష్మి కాంత్ సంతోష్ టాక్ తో పాటు సహకరించిన, నాందేడ్ జిల్లా ఉమ్రి గ్రామానికి చెందిన సయ్యద్ నదీం లను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి తెలిపారు. ఈ కేసును చేదించిన బోధన్ ఎసిపీ శ్రీనివాస్, బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ, బోధన్ టౌన్ ఎస్ఐ మనోజ్ కుమార్, ఎఎస్ఐ బాబురావు ,సిబ్బంది రవి, మహేష్, సాయి కుమార్,అశోక్ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

# మహిళలంటే వినిమయ సరుకు కాదు

-సామాజిక శక్తులు
ఐద్వా జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ



**ఖమ్మం, జనవరి 12(నినాదం):**
నేటి పెట్టుబడుదారి సమాజం, కార్పొరేట్ మీడియా మహిళలను వినిమయ సరుకు లాగా చూపిస్తూ వారి భద్రతకు భంగం కలిగించే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నాయని, మహిళలు తలుచుకుంటే సమాజ స్వరూపాన్ని మార్చగలరని, అలాంటి మహిళలు సామాజిక శక్తుల్లాగా ఎగిసిపడే సమయం ఆసన్నమవుతున్నదని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ అన్నారు. సోమవారం ఖానాపురం హవేలి పరిధిలో గల వేణుగోపాల్ నగర్ వన్ లో ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మెరుగు రమణ, సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య లు పాల్గొని మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో చాలా శక్తివంతంగా పనిచేస్తున్నారని, అలాంటి మహిళలను చులకన, భావనతో హేయభావంతో చూస్తే సహిస్తూ ఊరుకోరని, మహిళలు ఎంతో ఓపిక, ఓర్పుగలిగినవారైనప్పటికీ వారికి ఓపిక నసిస్తే ఎంతకైనా తెగించే ధైర్యవంతులని అన్నారు. మహిళలు పని ప్రదేశంలో వారికి భద్రత కల్పించాలని, వసతులు కల్పించాలని, మహిళల హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతిదలకు ఉంటుందని అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిని గోగుల శిరీష, రెండవ బహుమతిని అయితన బోయిన ఉపేంద్ర, మూడవ బహుమతిని పైడికొండల సురేఖ గెలుచుకున్నారు. వీరికి స్థానిక 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, మరియు ప్రజా సంఘాల నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ బహుమతులకు ఆర్థికంగా సహాయం చేసిన స్మార్ట్ కిడ్స్ పాఠశాల యాజమాన్యానికి, బొగ్గారపు బసవయ్య , మోత్కూరి వెంకటేశ్వర చారి, మోతారపు సుధాకర్, మచ్చ నిశాంత్ లను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొంగల తిరుపతిరావు, సిఐటియు నాయకులు గాలి వెంకటాద్రి, మహిళా సంఘం హవేలీ కార్యదర్శి కత్తుల అమరావతి, వేణుగోపాల్ నగర్ సిపిఎం నాయకులు దంతాల నరసింహారావు, దంతాల కేశవులు, మచ్చ భాస్కరరావు, మదగాని సంగయ్య, బోడపట్ల వెంకన్న, వలదాసు సునీత, గోగుల సుజాత, ప్రజా సంఘాల నాయకులు మాచర్ల గోపాల్, పోతురాజు వెంకటి, అమరబోయిన అంజని, తాళ్లపూడి మంగమ్మ, వేదగిరి మురహరి వేదగిరి నరహరి, తుమ్మలపల్లి నాగరత్నం,బొగ్గారపు పాపారావు,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్



**ఖమ్మం, జనవరి 12(నినాదం):**
రఘునాథపాలెం, మండలం..చిమ్మపూడి గ్రామంలో గత 8 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీలు బియ్యాన్ని అందించారు. అదేవిధంగాచిమ్మపూడి గ్రామంలో ఈ మధ్యనే స్వర్గస్తులైన రాచమల్లు.రాముడు కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీలు బియ్యాన్ని అందించడం జరిగింది..ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గుండ్ల ముత్తయ్య, వార్డు మెంబర్ శ్రీ దేశానిగాని నర్సయ్య, వార్డు మెంబర్ శ్రీ దంతాల వెంకటేష్ గ్రామ మాజీ వార్డ్ నెంబర్లు కాలింగి వీరబాబు,మద్దుల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు ఉపేందర్, గోవాడ వెంకటేశ్వర్లు, సచ్చు వీరబాబు రాముడు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగిందిఎంతోమందికి ఏదో విధంగా సహాయం చేస్తున్న గుత్తా సేవలను ప్రశంసిస్తున్న గ్రామ ప్రజలు.

## సంక్రాంతి చీరల పంపిణీ



**చింతపల్లి, జనవరి 12(నినాదం):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ సంక్రాంతి చీరలను పంపిణీ చేశారు.గ్రామంలో చీరలు అందని మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెహనా బేగం సిద్ధిక్ బాబా, గ్రామ కార్యదర్శి మురళీ మోహన్,వివోఏలు మేఘమాల, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాలకు తరలిరండి

- భారీ బహిరంగ సభ,జన్ సేవ దళ్ ఎర్రసేన కవాతును జయప్రదం చేయండి.
- ముఖ్య అతిధులుగా హాజరుకానున్న సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- చిమ్మపూడి గ్రామంలో రఘునాథపాలెం మండల స్థాయి జన్ సేవ దళ్ ట్రైనింగ్ క్యాంపు.



**ఖమ్మం, జనవరి 12(నినాదం):**
జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ,జన్ సేవ దళ్ ఎర్రసేన కవాతుకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని.కర్ణకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల.మల్లేష్ లు పిలుపునిచ్చారు.స్థానిక చిమ్మపూడి గ్రామంలో రఘునాథపాలెం మండల స్థాయి జన్ సేవ దళ్ ట్రైనింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వందేళ్ల సీపీఐ ఉద్యమ ప్రస్థానంలో అనేక మంది మృతవీరులు ప్రజా సమస్యలపై పోరాడి అమరులయ్యారని, భూమి భుక్తి ఎట్టిచారికి నుండి విముక్తి కోసం సాయుధ పోరాటని నడిపిన చరిత్ర సీపీఐ కి ఉందని వారు అన్నారు.నాటి స్వాతంత్ర్యం పోరాటం నుండి నేటి వరకు వందేళ్లలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని, ఆ స్ఫూర్తితో భవిష్యత్ లో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని వారు పిలుపునిచ్చారు.జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ,జన్ సేవ దళ్ ఎర్రసేన కవాతుకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిమ్మపూడి గ్రామ ఉప సర్పంచ్ జూల.వెంకటేశ్వర్లు,శాఖ కార్యదర్శి గాడిచర్ల.సత్యనారాయణ,సీపీఐ మండల నాయకులు షేక్.ఖాజాభీ, లక్ష్మ,చీన,ఉల్లెబోయిన. విష్ణుమూర్తి,రవి,పావురాల.రాములు,వెంకటేష్,రాచ్చర్ల.లక్ష్మీనారాయణ ,నరేష్,అల్లు పెద్దరెడ్డి,కాళంగి.చిన్న పిచ్చయ్య తదితర గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 13 జనవరి 2026


## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి ఆశీస్సులు అందుకున్న వెలిచాల



**కరీంనగర్, జనవరి 12(నినాదం):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం సాయంత్రం మంథనిలో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించారు. మంత్రి ఆశీస్సులు అందుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు రాజేంద్ర రావుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి తీరాలని అందుకు అహర్నిశలు పాటుపడాలని రాజేందర్రావుకు సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి రాజేందర్ రావు కు సూచించారు. బిఆర్ఎస్ బిజెపి కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సలహా ఇచ్చారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

### -కేకు కట్ చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, జనవరి 12(నినాదం):** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడుతూ, దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహనతో పార్లమెంట్ లో గళం ఎత్తడమే కాకుండా మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ గాంధీ,నెహ్రూ ఇందిర,రాజీవ్ ల ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని నరేందర్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,ఖంరోద్దీన్,లయక్, షభాన మహమ్మద్,ముల్కల కవిత, మీరాజ్,కీర్తి కుమార్,సుదర్శన్,మాసూమ్ ఖాన్,మహమ్మద్ భారీ,ఖలీల్ పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### -కనుముల వెంకటేష్ సర్పంచ్



**మల్లాపూర్, జనవరి 12 (నినాదం) :** వేంపల్లి గ్రామంలో ఇటీవల ఎన్నికైన సర్పంచ్ వెంకటేష్ నాయకులుగా కాకుండా సేవకులుగా ప్రజల వద్దకే వెళ్లి పాలన సాగిస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ సర్పంచ్ వెంకటేష్ ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, సాధ్యమైన పరిష్కారాల కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి పారదర్శకంగా పాలన అందించడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను స్వయంగా వింటున్న సర్పంచ్ విధానంపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇది గ్రామాభివృద్ధికి మంచి ఆరంభమని అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు




**అశ్వాపురం, జనవరి 12: (నినాదం)** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో సర్పంచ్ శ్రీ మచ్చ నరసింహారావు గారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ ముగ్గుల పోటీల్లో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పంచాయతీరాజ్ ఆఫీసర్ శ్రీ ముత్యాల రావు గారు హాజరై ముగ్గుల పోటీలను తిలకించి పాల్గొన్న వారిని అభినందించారు. అనంతరం విజేతలకు మరియు పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడిద మహేష్, పాలకవర్గ సభ్యులు దండి రాములు, కమటం సరిత, బొడ్డు తిరుపతమ్మ, ఉడతలు నాగమణి, గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, జిపిఓ చిరంజీవి, ఐకెపిసిసి రాధా రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివో ఎస్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు గ్రామీణ సంప్రదాయాలను కాపాడుతూ సామాజిక ఐక్యతను పెంపొందించాయి అని గ్రామస్తులు పేర్కొన్నారు.

# భీమ్‌గల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

### -అక్రమ చర్చి, అక్రమ నిర్మాణ గోడను తొలగించాలి

### -అధికారుల తీరును నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టిన వార్డు సభ్యులు, కాలనీవాసులు

### -రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి ఇన్చార్జి నాయకులు





**ఆర్మూర్, జనవరి 12 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ అధికార నిర్లక్ష్య వైఖరిని, విధుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం పట్ల, భీంగల్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల పదవ వార్డు సభ్యులు సోమవారం రోజున అవినీతి అక్రమాల కట్టడాలపై, అక్రమ చర్చి కట్టడంపై నిరసిస్తూ పదిమంది వార్డు సభ్యులతోపాటు, కాలనీ వాసులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రిలే నిరాహార దీక్ష చేపట్టిన వార్డు సభ్యులు, కాలనీ వాసులు మాట్లాడుతూ, వార్డులోని ఇంటి నంబర్ 1-9- లో అక్రమంగా చర్చి నిర్మించడమే కాకుండా, యదేచ్ఛగా అక్రమ చర్చిని కొనసాగిస్తు, మధ్య గల కాలాన్ని లో అక్రమ చర్చిలో ప్రార్థన చేయడం వల్ల కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేకాకుండా కాలనీలో గల రోడ్డు గుండా ప్రజలు నడిచే ప్రాంతంలో అక్రమ రహదారి గుండా అక్రమంగా గోడను నిర్మించాలని, దీంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై ఎన్నోసార్లు మునిసిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ, అక్రమ కట్టడాలను కూల్చివేసి, గతంలో మాదిరిగా యధావిధిగా పునరుద్ధరించాలని, కాలనీవాసులు పలుమార్లు విన్నవించినప్పటికీ, మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకోవడం వల్లే, పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపించారు. అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టకపోవడంతో నేడు నిరాహార దీక్ష చేపట్టాల్సి వచ్చింది అన్నారు. న్యాయపరంగా తమ కాలనీలో సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమ సౌకర్యాల కోసం పోరాడుతున్నప్పటికీ, అధికారులకు మొరపెట్టుకుంటున్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల విడ్డూరంగా ఉందని వార్డు సభ్యులు, కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు న్యాయం చేయకుంటే ఆమరణ నిరాహార చేపడతామని వారు హెచ్చరించారు. ఎన్నిసార్లు విన్నవించిన చర్యలు చేపట్టని మున్సిపల్ అధికారులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భీమ్గల్ మున్సిపల్ పట్టణ పరిధిలోగల పదో వార్డు సభ్యులు, కాలనీవాసులు నిరాహార దీక్ష అక్రమ కట్టడాలపై నిరసన వ్యక్తం చేస్తున్న నేపాధ్యంలో, బాల్కొండ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి,బైఠాయించి సంఘీభావం తెలియజేశారు. రిలే నిరాహార దీక్ష చేస్తున్న ప్రాంతాన్ని, శిబిరాన్ని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, భీంగల్ మండల తాసిల్దార్ షబ్బీర్ నిరాహార దీక్ష వద్దకు వెళ్లి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అక్రమంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని, అక్రమ గోడను వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేసి యధావిధా స్థితి కల్పించాలని వారు అధికారులకు విన్నవించారు. మున్సిపల్ అధికారి, తాసిల్దార్ లు కలిసి ఈ విషయమై ఆర్మూర్ సబ్ కలెక్టర్కు ఫోన్ ద్వారా విన్నవించారు. సబ్ కలెక్టర్ సైతం అక్రమ కట్టడాలు అయితే కూల్చివేయవచ్చని అధికారులకు సూచించారు. అధికారులు సైతం అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు జెసిబి ని తీసుకువెళ్లినప్పటికీ, మళ్లీ కూల్చి వేయకుండా అధికారులు జాప్యం చేయడం పట్ల, రిలే నిరాహార దీక్ష చేస్తున్న వార్డు సభ్యులు, కాలనీవాసులు, అక్రమ కట్టడాలను కూల్చి వేసే వరకు రిలే నిరాహార దీక్షను ఎన్ని రోజులైనా కొనసాగిస్తామని తెలియజేశారు. భీంగల్ మున్సిపల్ పరిధిలో పదవ వార్డు సభ్యులు అక్రమ కట్టడాల కూల్చివేతకై రిలే నిరాహార దీక్ష చేస్తున్న విషయాన్ని, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి పార్టీ నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సందర్శించి, రిలే నిరాహార దీక్షలో బైఠాయించి సంఘీభావం తెలియజేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో బిజెపి ఇన్చార్జి నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా భీమ్గల్ మున్సిపల్ పరిధిలోగల కాలనీలో అక్రమ ప్రార్థన మందిరాన్ని, అక్రమ గోడను కూల్చివేయాలని, దీంతో కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయమై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు, జిల్లా అధికారులకు కాలనీవాసులు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేసి, కాలనీ ప్రజలకు సౌకర్యం కల్పించి మెరుగుపరచాలని, లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 12 ( నినాదం):** స్వామి వివేకానంద జయంతి వేడుకలు ధర్మపురి పట్టణంలో, వివిధ గ్రామాల్లో ఘనంగా జరిగాయి.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కమలాపూర్ గ్రామంలో సర్పంచ్ కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ప్రతి ఏటా జనవరి 12న జరుపుకుంటారని తెలిపారు. ఇది ఆయన జన్మదినం మాత్రమే కాకుండా భారతదేశంలో జాతీయ యువజన దినోత్సవంగా కూడా పాటిస్తారని స్వామి వివేకానంద (పూర్వ నామం: నరేంద్రనాథ్ దత్త) 1863 జనవరి 12న కోల్కతాలో జన్మించారు. శ్రీరామకృష్ణ పరమహంస కళ్ళలో ప్రియ శిష్యుడిగా, వేదాంతం, యోగ శాస్త్రాలను పాశ్చాత్య దేశాలకు పరిచయం చేశారు. 1893లో షికాగో ప్రపంచ మతాల సమావేశంలో "అమెరికా సోదరులారా" అనే ప్రసిద్ధ ప్రసంగంతో ప్రపంచవ్యాప్త ఖ్యాతి పొందారని అన్నారు. బారత్‌లో తిరిగి వచ్చిన తర్వాత రామకృష్ణ మఠాన్ని, మిషన్‌ను స్థాపించారుని "మోక్షార్థం జగద్ధితాయ చ" అనే మంత్రంతో సేవా కార్యక్రమాలు చేపట్టారని 1902 జూలై 4న 39 సంవత్సరాల వయసులో మహాసమాధి పొందారని అన్నారు.జాతీయ యువజన దినోత్సవం కింద 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని యువతకు దిశానిర్దేశం చేసే ఆయన సందేశాలు ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు ప్రేరణ అని అన్నారు.స్వామి వివేకానంద కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదని ఆయన భారత జాగృత నిర్మాణ శిల్పి అని అన్నారు. బలమైన మనసు, స్వచ్ఛమైన ఆలోచన, సేవాభావం ఉంటే ఏ గ్రామమైనా, ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుందని చెప్పిన మహనీయుడని కొనియాడారు. ధర్మపురి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి 1981 గాజ మిత్రబృందం ఆధ్వర్యంలో 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి మరియు చిత్రపటానికి పుష్పమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జక్కు రవీందర్, మాడిశెట్టి శ్రీనివాస్, వొద్నాల రాజన్న, రాపర్తి రాములు, పారిపెల్లి రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాణిక్యలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో జాతీయ యువజన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల కరస్పాండెంట్ విజయ రవీందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ను అందరూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో విజయం సాధించాలి అని మరియు శుక్రవారం రోజు ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ యూత్ ఫెస్ట్ లో వివిధ విభాగాలలో బహుమతులు పొందిన విద్యార్థులు జి రుచిత బీకాం థర్డ్ ఇయర్, ఏ రవళి, నాగమణి, హాసిని మరియు పద్మావతి బీఎస్సీ ఎంపీసీఎస్ సెకండియర్, మరియు బెస్ట్ క్యాంపస్ అంబాసిడర్ గా నిలిచిన సమీరా బికాం సెకండ్ విద్యార్థి నులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్ గారు డైరెక్టర్లు ప్రభాకర్ శ్రీనివాస్ విజేందర్రెడ్డి చిరంజీవి శివ కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు, అభివృద్ధికి యువత భాగస్వాములవ్వాలి



**చేవెళ్ల జనవరి 12 (నినాదం):-** దేశానికి యువతే పునాది అని.భారతదేశ భవిష్యత్తు అభివృద్ధికి యువత భాగస్వాములు అవ్వాలని, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువతకు ఆయన ఇచ్చిన సందేశాలు నేటి సమాజానికి ఎంత ముఖ్యమో వివరించారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, స్వామి వివేకానంద బోధనలను ఆచర ణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్ మాణిక్యారెడ్డి చీర శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి కృష్ణ రెడ్డి పత్తి సత్యనారాయణ విఠల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాగా వెంకటేష్ అభిషేకర్ రెడ్డి రవి జయసింహ రెడ్డి ప్రకాష్ యధయ్య చందు పంతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు ఊపిరి పోసిన సర్పంచ్ రమేష్

### -మూన్యా తండాలో సమస్యలకు శాశ్వత పరిష్కారం

### -డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు పూర్తి.. రోడ్డు వెంట చెత్త తొలగింపు..



**కొత్తగూడెం, జనవరి 12 (నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దుదియాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూన్యా తండా గ్రామంలో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు సర్పంచ్ బానోత్ రమేష్ గెలిచిన అనంతరం శాశ్వత పరిష్కారం లభించింది. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ రమేష్ తక్షణమే స్పందించి పైపులైన్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, నడవడానికి కూడా ఇబ్బందులు ఏర్పడటం, దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గ్రామస్తులు పలుమార్లు విన్నవించిన విషయం తెలిసిందే. ప్రజల సమస్యను తన సమస్యగా భావించిన సర్పంచ్ బానోత్ రమేష్, అధికారులతో సమన్వయం చేసుకొని పైపులైన్ ఏర్పాటు పనులను ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేయించారు. అంతేకాకుండా గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంచె, చెట్లను తొలగించారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, ఉపసర్పంచ్ గుగులోత్ నరేష్, మున్యా తండా కాంగ్రెస్ నాయకులు భూక్యా బాబురావు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేశారు. పనులు పూర్తికావడంతో రోడ్లపై నీరు వెళ్లకుండా సమస్య పూర్తిగా తొలగిపోయింది. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఇలాంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ బానోత్ రమేష్ తెలిపారు. డ్రైనేజీ సమస్య పరిష్కారంతో మూన్యా తండా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.





# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
13 జనవరి 2026


# దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానందుడు

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం):** భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కోన శ్రీశైలం గౌడ్ తెలిపారు. మహా మేధావి అయినటువంటి స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర్ లో వల్లెపు వేణు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారులి ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ మన దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి అని, యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానందుడు అని, స్వామి



వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్,



గరికి రమేష్, రమేష్ మంజుల్కర్, షాకీర్, బండారి నారాయణ, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్, రమణారెడ్డి, శంకర్ గౌడ్, నాగన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి, పరుసు వేణు, బస్తీ పెద్దలు సంతోష్ గారు, యాదిరెడ్డి, వెంకటేష్, గోపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ సమీక్ష సమావేశం



**కాప్రా, జనవరి 12 (నినాదం) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో నాచారం సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్ లోని పెండింగ్ పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా డివిజన్ లోని పెండింగ్ పనులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని, టెండర్ దశ పూర్తయిన పనులకు శంకుస్థాపన చేసిన వెంటనే కాంట్రాక్టర్లతో పనులు ప్రారంభించాలని, మంజూరు చేసిన నూతన పనులకు వెంటనే శంకుస్థాపనకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉమా మహేశ్వరి, శక్తి సాయి నగర్ డివిజన్ ఏఈ స్పందన, మల్లాపూర్ డివిజన్ ఎఈ, సూరజ్ దేశాయ్, వర్క్ ఇన్స్పెక్టర్ జ్ఞానేశ్వర్ చారి, శ్రీనివాస్, భిక్షపతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కాప్రా, జనవరి 12 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగళ్ళ నవీన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి పరిచయం చేసి, భారత జాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడని వక్తలు గుర్తు చేశారు. ఆయన యువతకు స్ఫూర్తిదాయకమైన జీవితం, ఆలోచనలు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవినాయక్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి బీజేపీ కార్యకర్త సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువత దేశ నిర్మాణంలో ముందుండాలని, సేవా భావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్కా ప్రకాష్, కాటేపల్లి రవీందర్ రెడ్డి, బెక్కరి రవీందర్ రెడ్డి, అనితా పద్మా రెడ్డి, చిల్లా అశోక్ ముదిరాజ్, పాదం వెంకటేష్, యోగేశ్వర్ రెడ్డి, గంగిశెట్టి నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**మహేశ్వరం జనవరి 11(నినాదం):** తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక మరియు వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది వివేకానంద విగ్రహానికి యువజన సంఘం సభ్యులు పూల మాలలు వేసి అనంతరం పండ్లు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, తెలంగాణ యువజన సంఘాల అధ్యక్షుడు బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కడ్తాల్ గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యులు ఎర్రోళ్ళ రాఘవేందర్, వివేకానంద యూత్ అధ్యక్షులు సిలివేరు మదవులు వార్డు సభ్యులు కొప్పు వసంత గారు దూడ్డు పూలమ్మ మాదారం గణేష్ గౌడ్ నాయకులు జాంగీర్ బాబా గారు యువజన సంఘం సభ్యులు రావుల కుమార్ సందీప్ చారీ క్యామ మహేష్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం... స్వామి వివేకనందుడు



**నూతనకల్, జనవరి 12 (నినాదం):** వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని ఆయన బోధనలతో జాతీయ సమైక్యత, మత సమరస్యాన్ని పెంపొందించారని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని పలువురు వక్తలు మాట్లాడుతూ.. వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు. ఆయన బోధనలతో జాతీయ సమైక్యత,మత సమరస్యాన్ని పెంపొందించారని తెలిపారు. యువతలోని మేధాశక్తిని వెలికి తీయడానికి,సమాజ హితం కోసం ముందుకు నడిపించడానికి వివేకానందుని జీవితాన్ని చదవాలన్నారు. మహనీయుల ఆదర్శాలను నిజజీవితంలో పాటించినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ సందర్భంగా యువజన దినోత్సవాన్ని వివేకానంద వీరాభిమాని గొడిశాల రేణుక లింగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లికార్జున్,తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునిత, ఎస్సై నాగరాజు,ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి,నాగార్జున పాఠశాల కరస్పాండెంట్ వెంకన్న గౌడ్,బీజేపీ నాయకుడు కాప రవి,నాగం సుధీర్ రెడ్డి,అశోక్ యాదవ్,సురేందర్, సంజీవరెడ్డి,లింగరాజు,విట్టల్ రెడ్డి,గణేష్,వీరుయాదవ్,భరత్ పాల్గొన్నారు.

## ‹మీర్‌పేట్-బడంగ్‌పేట్ విలీన డివిజన్లకు సమాన హక్కులు



### • ఉచిత నీటి సరఫరా అమలు చేయాలంటూ బీజేపీ గళం

**మహేశ్వరం, జనవరి 12 (నినాదం):** మీర్ పేట్--బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన 57 నుంచి 62 డివిజన్లకు ఉచిత నీటి సరఫరా సౌకర్యం వెంటనే అమలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు జిహెచ్ఎంసి మరియు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ బి మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాదర్‌గుల్, ప్రశాంతి హిల్స్, జిల్లెల్గుడా, మీర్పేట్, బడంగ్‌పేట్, బాలాపూర్ డివిజన్లలో నివసిస్తున్న ప్రజలకు కూడా, ఇప్పటికే జిహెచ్ఎంసి వార్డుల్లో అమలులో ఉన్నట్లే నెలకు 20,000 లీటర్ల వరకు ఉచిత నీటి సరఫరా వర్తింపజేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. అంతేకాకుండా, గతంలో విధించబడిన పాత నీటి బిల్లులను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. విలీనమైనప్పటికీ ఈ డివిజన్ల ప్రజలకు ఇప్పటికీ జిహెచ్ఎంసి సంక్షేమ విధానాల లాభాలు పూర్తిగా అందడం లేదని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గాల కుటుంబాలపై నీటి బిల్లుల భారం తీవ్రంగా ఉందని, దీనిని తగ్గించడమే ఈ డిమాండ్ లక్ష్యమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ వినతిని సానుకూలంగా పరిగణించి, సమానత్వం మరియు న్యాయం సూత్రాల ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్--బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులు ద్యాసని తిరుపతిరెడ్డి, ఇందిరావత్ రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజాప్రతినిధి ఏ. బీమ్ రాజ్, రాష్ట్ర నాయకులు చెవ్వ శ్రవణ్, నిఖిల్ సింగ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మీర్ పేట్-- బడంగ్‌పేట్ ప్రజలకు జిహెచ్ఎంసి లోని ఇతర ప్రాంతాల మాదిరిగానే సంక్షేమ పథకాల సమాన ప్రయోజనాలు అందాలని ఈ ఉద్యమం ద్వారా బీజేపీ స్పష్టం చేసింది.

## కడ్తాల్ మండలంలో ప్రియాంక గాంధీ జయంతి



**మహేశ్వరం జనవరి 12 (నినాదం):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో ఎంపీ ఏఐసి సి అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభావత్ బిచ్చ నాయక్ మరియు కర్తాల్ పట్టణ గ్రామ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్ గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిసిసి సభ్యులు ఆయన శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాద నరసింహ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ చేగురు వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పేద కుటుంబాన్ని అక్కున చేర్చే విధంగా బడుగు బలహీన వర్గాలకు గాంధీ కుటుంబం ఎన్నో సంస్కరణలు తెచ్చి ఆదుకోవడం జరిగింది. ఈరోజు బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పథకాన్ని నీరుగారిచే విధంగా పేరు మార్చి అటల్ బిహారి వాజ్పేయి పేరు వచ్చే విధంగా బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరించి పేద ప్రజలపై భారాన్ని మోపి వారి కడుపున కొట్టే విధంగా ప్రయత్నం చేస్తుంది ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకొని తీరాలని కోరడం జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుంది 6 గ్యారంటీలు అన్ని గ్యారెంటీలు అమలు ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సీట్లు గెలుచుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ రాయకండి బిక్షపతి ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి ఎక్కువైపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మైసిగండి సర్పంచ్ ప్రేమ జవహర్లాల్ ఉప సర్పంచ్ హిరాసింగ్ నాయక్ కర్తాల్ వార్డ్ నెంబర్లు మంకీ మహేష్ సిహెచ్ మహేష్ కరుల రమేష్ కరోల పెరుమళ్ళ మల్లయ్య లక్ష్మయ్యలక్పతి నాయక్ జహంగీర్ బాబా షాబుద్దీన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోసు రవి భాను కిరణ్ తులసి రామ్ నాయక్ రాఘవులు చందోజి వినోద్ నాయక్ వినోద్ జాంగిర్ అలీ రామకృష్ణ హనుమాన్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్ విష్ణు రాజేష్ సత్యం యాదవ్ ఇమ్రాన్ బాబా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తడి, పొడి చెత్తను వేరు చేయాలి

### డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

**రాజేంద్రనగర్, జనవరి 12 (నినాదం):** నార్సింగి జిహెచ్ఎంసి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దుకాణదారులు క్రమం తప్పకుండా తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.... శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి, మణికొండ, ప్రాంతాల పరిధిలో ఉన్న కమర్షియల్ ఏరియాలో ప్రతి దుకాణదారుడు, హొటల్ యజమున్యాలు, తడి చెత్తను, పొడి చెత్తను, వేరు వేరు డబ్బాలలో వేసి చెత్త తరలించే ఆటోకు అందించాలని ఆయన సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువులుగా తయారు చేసుకోవచ్చని ఆయన అన్నారు. పొడి చెత్త తో రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగించవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతిని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలియజేశారు. తడి ,పొడి చెత్తను వేరు చేయని యెడల ఈనెల 16 నుంచి జరిమానా విధించబడుతుందని ఆయన సూచించారు.

## చైతన్య సదస్సుకు తరలిన సర్పంచ్‌లు




**మహేశ్వరం జనవరి 12 (నినాదం):** జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్ల చైతన్య సదస్సుకు కడ్తాల మండలం నుంచి సర్పంచ్లు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలనా వ్యవహారాలు, గ్రామ సభలు, పంచాయతీ పాలకవర్గ సమావేశాల నిర్వాహణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అవగాహన కల్పించారు. సదస్సుకు తరలినవారి లో సర్పంచ్లు ప్రేమ జవహర్ లాల్ నాయక్, బొప్పిడి గోపాల్, నర్సింహా గౌడ్, కరుణాకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## శంషాబాద్‌లో చీఫ్ మినిస్టర్ కప్ ‘ టార్చ్ ర్యాలీ




**రాజేంద్రనగర్, జనవరి 12 (నినాదం):** శంషాబాద్ లో చీఫ్ మినిస్టర్ కప్పు 2025 టార్చ్ ర్యాలీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. . సోమవారం శంషాబాద్ క్రీడలు ఉత్తేజ భరితంగా ఉత్సాహంగా జరిగాయి.తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ , రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ - 2025" లో భాగంగా శంషాబాద్ ఓల్డ్ పిఎస్ దగ్గర నుంచి భారీ టార్చ్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. జనవరి 08 నుండి 17 వరకు జరుగుతున్న ఈ టార్చ్ రిలీలో భాగంగా, క్రీడాకారులు స్థానిక నాయకులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. "యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ దత్, ఎంపీడీవో మున్ని, స్థానిక నాయకులు, క్రీడాకారులు, గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మహేశ్వరం, జనవరి 12 (నినాదం) :** మహేశ్వరం మండలం పరిధిలోని సర్పంచ్ ఎం. నవీన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మహేశ్వరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిసిన సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొంటారని, మహేశ్వరం గ్రామ యువత స్వామి వివేకానంద సూక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగలన్న సర్పంచ్ నవీన్ చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, సెక్రెటరీ సుజాత, ఉప సర్పంచ్ జొరల రమేష్, వార్డు సభ్యులు టీంగిరికారి బేబీ మక్కజి, పోల్కం సునీత మహేందర్, అవులకాడి కిష్టమ్మ,స్వర్ణగంటి సంజీవ, ఎస్.కె ఆజం, కాడమోని స్వాతి ప్రభాకర్, వత్తుల షాలిని, గదగూటి శ్రీశైలం, కాకి పరమేష్,ఆకుల వీరబాబు, సున్నం స్వప్న కృష్ణ, అవులకాడి శ్రీశైలం, జాటవత్ హన్మంతు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మన శరీరానికి...
# వెల్లుల్లి అందించే లాభాలు

**మనం వంటల్లో వాడే అనేక పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి. దీనిని మనం ఎంతో కాలంగా వంటల్లో వాడుతున్నాం. దీని శాస్త్రీయనామం అల్లియం సాటివమ్. వంటల్లో వెల్లుల్లిని వాడడం వల్ల వంటలకు చక్కటి రుచి వస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అంతేకాకుండా వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. దీనిలో శోథ నిరోధక లక్షణాలతో పాటు యాంటీ మైక్రోబియల్ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన మొత్తం ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. వెల్లుల్లిలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లతో పోరాడే శక్తి పెరుగుతుంది.**




### లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..

వెల్లుల్లిని తీసుకోవడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించి శరీర ఆరోగ్యాన్ని ముఖ్యంగా కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతగానో సహాయపడుతుంది. వెల్లుల్లి జీర్ణ వ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాను పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దీంతో జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు జీర్ణ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తద్వారా శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. వెల్లుల్లిలో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. అలాగే వివిధ రకాల క్యాన్సర్లలో కణ మరణాన్ని కూడా వెల్లుల్లి ప్రేరేపిస్తుంది. ఇలా అనేక రకాలుగా వెల్లుల్లి మన మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

రోగనిరోధక శక్తి పెరగడం వల్ల జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. వెల్లుల్లి నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది రక్తనాళాలు సడలించడానికి, యాంజియోటెన్సిన్ కన్వర్టింగ్ ఎంజైమ్ ను నిరోధిస్తుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి మనకు ఎంతో సహాయపడుతుంది. దీంతో గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా వెల్లుల్లి మనకు దోహదప డుతుంది. దీనిలో ఉండే శోథ నిరోధక లక్షణాలు వాపును, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.



దీంతో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల లక్షణాలు తగ్గడంతో పాటు వాటి ప్రమాదం కూడా తగ్గుతుంది.

### స్త్రీల సమస్యలకు..

వెల్లుల్లిలో ఫ్లేవనాయిడ్స్, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ నుండి కణాలను రక్షిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. స్త్రీలల్లో ఈస్ట్రోజన్ స్థాయిలను పెంచడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఇది ఎముకల సాంద్రతను నిర్వహించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఎముకల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల ఋతుక్రమం ఆగిన మహిళల్లో వచ్చే ఎముకల పగుళ్లు, బోలు ఎముకల వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే క్రీడాకారులు, ఆటలు ఎక్కువగా ఆడే వారు వెల్లుల్లిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది వ్యాయామం వల్ల కలిగే అలసటను తగ్గించి శారీరక ధృడత్వాన్ని, శక్తి స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## మహాజాతరకు
# మొక్కుల భారం

- మేడారంలో అమాంతం పెరిగిన యాట రేట్లు
- కొండెక్కి దిగిరానంటున్న 'కోడి'
- జాతర మొక్కులకు మేక, కోడి ప్రత్యేకత
- ధరలకు మేడారం భక్తుల విలవిల



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రెండేళ్లకోసారి కుంభమేళ తరహాలో వనంలో జరిగే వన దేవతల జాతర సామాన్యులకు భారమవుతుందని చెప్పకనే చెప్పచ్చు...జాతర మొక్కులు తీర్చుకోవాలంటే పెరిగిన ధరలను చూసి ఆందో ళన చెందాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి..ముఖ్యంగా మేకలు, కోళ్ల రేట్లు అమాంతం పెంచే శారు, దీంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన మేడారం మహాజాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తులు ఎములాడ, కొండగట్టు, కొమురవెల్లి, ధర్మపురి జాతరలకు వెళ్లి మొక్కులు సమర్పించిన తరువాతే మేడారంలో జరిగే మహాజాతరకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సమ్మక్క–సారలమ్మకు బంగారం (బెల్లం) మేకలు, కోళ్లు బలిచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. నెల రోజుల ముందే భక్తులు మహాజాతరలో మొక్కులు చెల్లించుకునేందుకు అమ్మవార్లకు లక్షలాదిగా మేకలు, కోళ్లు, గొర్రెలు కొనుగోలు చేసుకుంటారు. ఈ సారి యాటలు, నాటు కోళ్లకు రేట్లు భారీగా పెరగడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మేడారం జాతర సమయంలో రేట్లు రెండింతలు పెరిగిపోవడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. మహాజాతరకు ముందు బద్ది పోచమ్మ బోనం మెదలుకుని మేడారం మొక్కుల వరకు భక్తులకు మొక్కులు భారమవుతున్నాయి.



### చుక్కలు చూపిస్తున్న రేట్లు..!

మేడారం మహాజాతరలో ఆదివాసీల ఆరాధ్య దైవాలకు బలి ఇచ్చే మేక (యాటపోతు), నాటు కోడి (ఎదురు పిల్ల), కొబ్బరికాయ రేట్లు భక్తులకు చుక్కలు చూపిస్తున్నాయి. గ్రామాల్లో సమారు 10కిలోల మటన్ వచ్చే యాటపోతుకు రూ.12 వేల నుంచి రూ. 14వేల వరకు పలుకుతోంది. నాటు కోడి కిలోకు రూ. 550నుంచి 600 పైమాటే. ఒక్క కొబ్బరికాయలు రూ.35 నుంచి రూ. 40 వరకు పలుకుతోంది. చాలా మంది వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి మేక పోతు, పొట్టేళ్లను తెచ్చి అటవీ గ్రామాల్లో విక్రయిస్తున్నారు. మహాజాతరకు నాటు కోళ్లు, గొర్రె పోతు, మేక పోతులకు డిమాండ్ ఉన్నప్పటికీ భక్తులు మాత్రం వనదేవతల కటాక్షం కోసం ఖర్చులకు వెనకాడకుండా మొక్కులు చెల్లించుకుంటున్నారు.

### వెహికిల్ రెంట్లకు రెక్కలు..!

జాతరల సీజన్లో వెహికిల్ రెంట్లకు రెక్కలొచ్చాయి. ప్రతి రెండేళ్లకో సారి నిర్వహించే ఆదివాసీల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు వెహికిల్ రెంట్లు తడిసి మోపెడవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, కొండగట్టు అంజన్న, కొమురవెల్లి మల్లన్న, ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి దివ్య క్షేత్రాలు వెళ్లి దైవదర్శనాలు చేసుకున్న అనంతరమే మేడారం సమ్మక్క– –సారలమ్మను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ జాతరలకు వెళ్లడానికి వెహికిల్ రెంట్లను యజమానులు అమాంతం పెంచడంతో భక్తులపై అద్దె భారం అధికంగా పడుతోంది. కారు, టాటా ఎస్, క్వాలీస్, టాటా సుమోలు వెళ్లేందుకు ఒక్కో కుటుంబం రూ.15 వేలల్లో వాహనాదారులకు చెల్లించాల్సి వస్తుంది. జాతరలో మొక్కుల ఖర్చులతో ఓ సామాన్యం కుటుంబానికి సుమారుగా రూ. 20 నుంచి రూ. 25 వేలు వరకు ఖర్చవుతోంది.

### డిమాండ్ పెరిగినా భలే గిరాకీ..!

దేవతలకు మొక్కులు చెల్లించేందుకు భక్తులకు కావల్సిన మేక పోతు, పొట్టేలు, నాటుకోళ్లు, కొబ్బరికాయలు భలే గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో కోళ్ళు, గొర్రెలు, మేకల భారీగా డిమాండ్ పెరిగింది. సీజన్ను దృష్టిలో పెట్టుకున్న వ్యాపారులు క్రమేపీ రేట్లను పెంచి అమ్ముతున్నారు. అయితే రేట్లు పెరినప్పటికీ తల్లులకు మొక్కులు సమర్పించేందుకు భక్తులు ఎంత రేటైనా పెట్టి కొనుగోలు చేస్తున్నారు. మేడారంకు జాతరకు ముందు భక్తులు వేములవాడకు తప్పనిసరి వెళ్లాల్సి ఉండడంతో వెహికిల్ ఓనర్లు రెంట్లు రెండింతలు పెంచారు. దీంతో అటవీ గ్రామాల్లో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.



# మార్కెట్

## యూటర్న్ తీసుకుని సూచీలు
# రయ్ రయ్..

### గంటలో స్టాక్ మార్కెట్లో మారిన సీన్

అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్ను ప్రభావితం చేశారు భారత్లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. భారత్– అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్సిలికాన్ కూటమిలోకి భారత్ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

**సూచీల గమనం ఇలా..**

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్అండ్టీ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

15న సెలవు: మహరాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్కు ఈ నెల 15వ తేదీన సెలవు రానుంది. ఈక్విటీ, డెరివేటివ్స్, కమొడిటీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ వెల్లడించాయి.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.సోమవారం హైదరాబాదు నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సిఎస్ రామకృష్ణారావుతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య వీసీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఎన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయ్యాయని, వాటి నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయి ఇంకా వాటికి భూ కేటాయింపు జరగని నియోజకవర్గాల్లో కలెక్టర్లు చొరవ తీసుకొని వేగంగా భూమి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శంకుస్థాపన పూర్తయిన జిల్లాల్లో నిర్మాణ పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనేది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంశమని, అన్ని వర్గాల



విద్యార్థులని సకల సౌకర్యాలతో ఒకచోట చదువుకునే విధంగా చేసిందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. కాబట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునే విధంగా నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వం వీటిని నిర్మాణం పూర్తి చేయాలని భావిస్తుందని, ఆ దిశగా పనులు ముందుకు తీసుకెళ్లాలన్నారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో, సకల మౌలిక సదుపాయాలు ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనుల్ని జిల్లా కలెక్టర్లు నెలకొకసారి ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించాలని సూచించారు. వారానికి ఒకసారి ఆన్లైన్ ద్వారా పాఠశాలలో నిర్మాణ పనుల్ని సమీక్షించాలన్నారు. పనులు అత్యంత నాణ్యవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఈవో అబ్దుల్ ఘని, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలి

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలి

***రైస్ మిల్లుల అనుమతుల పై వివరాలు సేకరించి నివేదిక ఇవ్వండి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం***

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం) :** భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తహశీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారిగా పెండింగ్ దరఖాస్తులపై వివరణ అడిగారు.భూభారతిలో 60 రోజులకు మించి తహసిల్దార్ లాగిన్ లో ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు.వారం రోజుల్లో తహసిల్దార్ లాగిన్ నుండి క్లియర్ చేయాలని ఆదేశించారు.ఇప్పటికే కలెక్టర్ లాగిన్ కు పంపించిన వాటిలో కొన్నింటికి ఫిజికల్ ఫైల్ పంపకపోవడంపై ప్రశ్నించారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ దరఖాస్తులు 60 రోజుల వరకు తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఏముందని ప్రశ్నించారు. వారం రోజుల్లో తహసిల్దార్ లాగిన్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు సాధ్యమైనన్ని పరిష్కరించాలని, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ లాగిన్ కు పంపాల్సినవి తగిన రికార్డులతో పంపించాలని ఆదేశించారు.రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా మండలాల్లో ఉన్న రైస్ మిల్లుల పూర్తి వివరాలు సేకరించి నిర్ణిత ప్రొఫార్మాలో జిరాక్స్ ప్రతులు జత చేసి వారం రోజుల్లో నివేదిక పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు.జిల్లాలో ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి మండలాల వారిగా ఓటరు ప్రోజెన్సీ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి బి.ఎల్ ఓ రోజుకు కనీసం 10 మ్యాపింగ్ లు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, అందరూ తహసీల్దార్లు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు




# మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం):** జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం హైదరాబాదు నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు కలెక్టర్లు అంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. నేడు వార్డు వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ తుది జాబితా ప్రదర్శించడంతోపాటు, 16వ తేదీ నాడు పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ తుది జాబితాలను ప్రదర్శించాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించేలా అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. రిజర్వేషన్ కు సంబంధించి 2024లో నిర్వహించిన సామాజిక ఆర్థిక జనాభా సర్వే డేటా ఆధారంగా, మహిళలకు సంబంధించి 50% రిజర్వేషన్లను లాటరీ పద్ధతి ద్వారా ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 2011 సెన్సస్ ఆధారంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల్ని సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల వారీగా ఓటర్ తుది జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. అనంతరం మునిసిపల్ కమీషనర్ లకు పుర ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తూ ఓటర్ జాబితాను అన్ని గుర్తింపు పొందిన పార్టీలకు సమర్పించి అక్విటెన్స్ తీసుకోవాలన్నారు. ఈరోజు ప్రదర్శించిన జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం 16వ తేదీన పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వారి ఓట్లను, గ్రామీణ ఓట్లను జాగ్రత్తగా అన్ మ్యాప్ చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం మున్సిపల్ కమిషనర్లు ఎంపిక చేసుకున్న భవనాల్లో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎంపిక చేసుకున్న భవనాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా వెళ్లి సందర్శించి అక్కడ సదుపాయాలను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం);** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం, తెలంగాణ
13 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అలరించిన రంగవల్లులు...

### ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**జవహర్‌నగర్, జనవరి 12 (నినాదం):** అలరించిన రంగవల్లులు సంక్రాంతి ముగ్గుల పోటీలని గ్రేటర్ హైదరాబాదు జవహర్ నగర్ మదర్ తెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ తెలిపారు. సంక్రాంతి పండగ సంబరాల సందర్భంగా మదర్ తెరిసా కాలనీలో సుఖినోభవంతు ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సంబురంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని ముఖ్యంగా జవహర్ నగర్ పరిధిలోని వివిధ కాలనీలలో సంబరంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని ఈ ముగ్గుల పోటీలు పల్లెలు పట్నాల జీవనాలకు ప్రతి కలని, పల్లె ప్రకృతి పిలిచినట్టు జవహర్ నగర్ కాలనీలలో ముగ్గుల పోటీలు జరగడం ఆనందదాయకమన్నారు. సుఖినోభవంతు చైర్మన్ రత్నప్రభ మాధవి భాగ్యవతి జయలక్ష్మి తదితరులు ముగ్గుల పోటీలో ప్రతిభ కనపరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతిని బి. పూజకు, రెండవ బహుమతిని వెన్నెలకు, మూడవ బహుమతిని చంద్రకళకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఐక్య సంఘం అధ్యక్షులు రమేష్ చారి ,రేషన్ డీలర్ల అధ్యక్షుడు అశోక్ గుప్తా, మహేందర్ యాదవ్, దివాకర్, చిన్నారెడ్డి, భాస్కర్ గౌడ్, కిషోర్, మీనాక్షి, శ్రీనివాస్, సరస్వతి, మంజుల ,రవి, భాగ్యలక్ష్మి, శారద ,చంద్రకళ ,శ్రీను, రాజు, రాము, అధిక సంఖ్యలో కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ

### యువత ప్రతిభ వెలికితీతే లక్ష్యం : అధికారులు



**నల్లబెల్లి, జనవరి12(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీల రెండో ఎడిషన్‌లో భాగంగా మండలంలో సోమవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ర్యాలీని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపీవో రవి, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలు యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదిక అని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే ఈ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం కప్ ప్రధాన ఉద్దేశమని అధికారులు వివరించారు. క్రీడా రంగంలో ప్రతిభ చూపిన యువతకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనురాధ, ఏపీఎం సుధాకర్, సూపరింటెండెంట్ అభిద్ అలీ, పీడీలు రవీందర్, రవికుమార్, బిక్షపతి, శేఖర్, శ్రీకాంత్, విజేందర్, మహేష్ పాల్గొన్నారు. అలాగే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సీఏలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ సందర్భంగా మండల కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. యువత క్రీడలపై ఆసక్తి చూపుతూ పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


### హెచ్ఎం యాకూబ్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి12(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, దేహదారుఢ్యం పెంపొందడంతో పాటు యువత మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడతాయని రంగాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నం యాకూబ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యువజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలను క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న యాకూబ్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉన్నత చదువులు అభ్యసిస్తూ లక్ష్యసాధన వైపు ముందుకు సాగాలని తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణతో పాటు మంచి ఆలోచనలను పెంపొందిస్తాయనిపేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, క్రీడల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, పోలీసులు జితేందర్, ఓదెలు, పీఈటీలు జి.రవీందర్, జి.బిక్షపతి, యు.శేఖర్, శ్రీకాంత్, విజేందర్, మహేష్‌తో పాటు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్



**నల్లబెల్లి, జనవరి12(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం యువత స్వామి వివేకానంద ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద మాటలతోనే కాక ఆలోచనలతో దేశ యువతలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చినమహానుభావుడని అన్నారు. యువత బానిసత్వాన్ని భయపడే వారిగా కాకుండా, బానిసత్వాన్ని చెరిపేసే ధైర్యవంతులుగా ఎదగాలని స్వామి వివేకానంద కోరుకున్నారని తెలిపారు. ధర్మం అంటే బలహీనత కాదని, సంస్కారం అంటే మౌనం కాదని, దేశం అంటే మాటలు కాదు త్యాగమని స్వామి వివేకానంద బోధనలను వినయ్ గౌడ్ గుర్తు చేశారు. నేటి యువత ఆయన సందేశాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు వల్లే పర్వతాలు, కొండ్లె రమేష్, ధర్మారం క్రాంతికుమార్, కొనుకటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరతకు నిదర్శనం

# మన 'ప్రజల మనిషి' రావుల శేషగిరి

### ఘనంగా రావుల శేషగిరి జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా, నిరంతరం ప్రజా సేవకు అంకితమౌతూ కౌన్సిలర్ గా కార్పోరేటర్ గా పలుమార్లు ప్రజలచే ఎన్నుకోబడి రెండు దశాబ్దాలు నిరాటంకంగా ప్రజాసేవకే అంకితమైన నిరాడంబర జీవి కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు గాజులరామారం డివిజన్లోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. రావుల శేషగిరి జన్మదిన వేడుకలలో భాగంగా ఉషా ముల్లపూడి ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన వంగవీటి రంగ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడే రావుల శేషగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు అన్నార్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. రెండు దశాబ్దాల కాలం నిరంతరాయంగా కుత్బుల్లాపూర్‌లో సాటిలేని నాయకత్వం చేపట్టి రాజకీయాల్లో హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉండే నాయకులు చాలా అరుదు. ఆ అరుదైన వారిలో రావుల శేషగిరి గారు ఒకరుగా పలువురు ప్రశంసిస్తుంటారు.

**"అధికారం తలకెక్కని వినయం..**

సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే తత్వం ఇవే ఆయనను ఒక్కసారి కౌన్సిలర్ గా ఫ్లోర్ లీడర్ గా మూడు సార్లు కార్పొరేటర్ గా ఒకసారి నాలా కమిటీ చైర్మన్గా రెండుసార్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా వరుసగా గెలిపించాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆయనకు సాటి, పోటీ ఎవరు రారని ఆయనకు ఆయనే సాటీగా ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు.

**ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే మహానేత రావుల శేషగిరి**

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం కార్పొరేటర్ రావుల శేషగిరి కె సొంతం. ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం కేవలం ఓటుతో ముడిపడి ఉన్నది కాదు, అది ఒక కుటుంబ బంధం. అచంచలమైన విశ్వాసం,ఒక వ్యక్తిని నాలుగు సార్లు వరుసగా ప్రజలు ఎన్నుకున్నారంటే, ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకం ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు. పేదల పక్షపాతి,నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పని చేసే ఆయన పనితీరు ఇతర నాయకులకు ఆదర్శం. కార్పొరేటర్ రావుల శేషగిరి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు.

**కార్పొరేటర్ రావుల శేషగిరికి పలువురి జన్మదిన శుభాకాంక్షలు..**

రావుల శేషగిరి యువసేన అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, లైన్స్ క్లబ్ శ్రీకృష్ణదేవరాయ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## తూమార్ చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి





- **అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం):** జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి దూలపల్లి డివిజన్లోని తూమార్ చెరువును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో అన్యాక్రాంతమవుతున్న చెరువు ప్రాంతాన్ని, తూము పూడ్చివేతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులోని కొంత ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో మట్టి పోసి పూడ్చి వేస్తున్నారని, తద్వారా చెరువు అలుగు పాదవడంతో పాటు క్రింద ఉన్న తూమును పూడ్చివేయడం వల్ల చెరువులో అధికంగా ఉన్న నీరు రోడ్డు పై పారుతుందన్నారు. మరోపక్క స్మశాన వాటికలోకి చెరువులోని నీరు చేరడం వల్ల దహన సంస్కారాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూపి తాత్కాలిక మరమ్మత్తులతో పాటు ప్రణాళికా బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, చింతల దేవేందర్, రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, వెంకటేష్, దుర్గా అశోక్, రాజు, లక్ష్మణ్, రాకేష్, మహేష్, శ్రీకాంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా సభావాట్ సాయికుమార్ నాయక్

- **మైసిగండి రాజకీయాల్లో యువతకు కొత్త దిశ**



**మహేశ్వరం, జనవరి 12 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన యువ నాయకుడు సభావట్ సాయికుమార్ నాయక్ ను కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం అధికారిక నియామక పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా మండలం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయికుమార్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలంటే కాంగ్రెస్ యూత్ విభాగం బలంగా ఉండాలని, అందుకే సాయికుమార్ లాంటి యువ నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించామని పార్టీ నేతలు పేర్కొన్నారు. యువతను పార్టీ వైపు మరింత ఆకర్షించడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో యూత్ విభాగం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సభావత్ సాయికుమార్ నాయక్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వృథ చేయనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి కళాశాల వరకు కాంగ్రెస్ యూత్ విభాగాన్ని చురుకుగా తీసుకెళ్లి యువతకు ఒక బలమైన వేదికగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నియామకం తో ప్రతి గ్రామం మండలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి. యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో సాయికుమార్ నాయక్ కీలక పాత్ర పోషిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సాయికుమార్ నాయక్ నియామకంతో మైసిగండి రాజకీయాల్లో యువతకు కొత్త ఉత్సాహం ఏర్పడిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ యూత్ విభాగం మరింత చురుకుగా పనిచేసే అవకాశాలు ఉన్నాయని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు సీనియర్ నేతలు యువకులు అభిమానులు స్నేహితులు బంధువులు మిత్రులు తదితరులు ఉన్నారు.

## రంగాపురం గ్రామ సమస్యలపై

# సర్పంచ్‌కు వినతి

### ఆరవ వార్డులో సమస్యల పరిష్కారం

### కోరిన వార్డ్ మెంబర్ కుసుంబ విశ్వతేజ



**నల్లబెల్లి, జనవరి12(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామపంచాయతీ సర్పంచ్‌కు వార్డ్ మెంబర్ కుసుంబ విశ్వతేజ వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఉదయం 9 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశంలో ఆరవ వార్డు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరవ వార్డు మెంబర్ కుసుంబ విశ్వతేజ మాట్లాడుతూ, తమ వార్డులో తీవ్రంగా ఉన్న మంచినీటి కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ సదుపాయం లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపై నిలిచి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని వివరించారు. గ్రామంలో వారానికి కనీసం ఒక్కరోజైనా సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. అలాగే గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు, మెటల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి విన్నవించారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ కస్రోజ్ రామ్మూర్తి, వార్డ్ మెంబర్లు క్యాతం సుశీల్ కుమార్, కందకట్ల శ్రీహరి, ఉప్పుల ఆమని, పాలపిందెల శిరీష, కొడేపాక పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అన్నదాన కార్యక్రమానికి

## కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

### టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పిలుపు

### రాంకీ సహకారంతో 11వ విడత అన్నదానం





**జవహర్ నగర్, జనవరి 12 (నినాదం):** రైతు అన్నదాన కార్యక్రమానికి కార్పొరేట్ స్వచ్ఛంద, సంస్థలు ముందుకు రావాలని టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్- మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నాడు రాంకీ యజమాన్యం సహకారంతో 11వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి అర్ పి ఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని హాజరై మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరంతరంగా ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 11వ విడత నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాంకీ యజమాన్యం సహకరించిందని వారికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం సుమారు 100 మంది వరకు అన్నదానం అందిస్తున్నామని మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరింత ఎక్కువ మందికి అన్నదానం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. రైతుకు మేలు చేస్తే దేశానికి మేలు చేసినట్లేనని, రైతే రాజు అన్నారు, స్వాతంత్రోద్యమ సమయంలో జై జవాన్ జై కిసాన్ అని పిలుపునిచ్చిన స్వాతంత్ర సమరయోధులు వారు రైతులకు ఇచ్చిన గౌరవాన్ని ప్రస్తుతం గుర్తుతెచ్చుకోవడం ముదాబావమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, చిక్కుడు నరసింహ తోపాటు రాంకీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేట కోర్టులో

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**దమ్మపేట, జనవరి 12(నినాదం):** మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి బి భవాని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లార్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తని పేర్కొన్నారు. ఆయన బోధనలు, ప్రశంగాలు ఎప్పుడు యువతకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఆయన ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్సవం జరుపుకుంటారని, అందుకే జనవరి 12 రోజును యువ దివాస్ అని కూడా పిలుస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కోర్ట్ కు వచ్చిన కక్షదారులకు మిటాయిల పంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్



అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, మరియు సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు ,లక్కినేని నరేంద్రబాబు, యువ న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్, కోర్ట్ సూపర్నెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
13 జనవరి 2026



## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (నినాదం)**

ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించాలని షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్అం తరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్సూ పరింటెండెంట్ లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్యమాట్లాడుతూ పరీక్షల వివరాలను వెల్లడించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 21వ తేది వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ప్రాక్టికల్ పరీక్షలకు 5639 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వారిలో ఇంటర్మీడియట్ జనరల్ ద్వితీయ సంవత్సరం 3360 మంది విద్యార్థులు, ఒకేషనల్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2279 పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షల అనంతరం ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు మొదలై మార్చి 18వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మానవాళి మనుగడకు
# మొక్కలే జీవనాధారం
### సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య

**కల్వకుర్తి, జనవరి 12 (నినాదం):**

మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య అన్నారు. సోమవారం ఊర్కొండ మండల పరిధిలోని తిమ్మనపల్లి గ్రామంలో సర్పంచ్ నర్సరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని, మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిడ్డు కవిత వెంకటయ్య, వార్డ్ మెంబర్ సల్వాది కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

**కల్వకుర్తి, జనవరి 12 (నినాదం):**

సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 108 గవర్నర్ కల్మీచర్ల రమేష్ కోరారు. సోమవారం సరదాల సంక్రాంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పోటీలకు పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటు సంక్రాంతి పండుగ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలిసేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వనిత క్లబ్ బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి స్థానం ప్రియాంక, రెండవ స్థానం సరిత, మూడవ స్థానం శిరీష సాధించారు. వీరితోపాటు ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి కింద చీరను బహూకరించారు. మొదటి బహుమతిని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ అందించగా రెండవ బహుమతిని గవర్నర్ కల్మచర్ల రమేష్, మూడో బహుమతిని డిస్టిక్ పిఆర్ఓ చిగుళ్లపల్లి శ్రీధర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్లు అందజేశారు. ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాదం హరీష్, గోవిందు సంతోష్, గోవిందు మౌనిక, స్రవంతి, రమాదేవి, నరసింహులు గుప్తా తదితరులతోపాటు మహిళలు యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై.. ఆస్తి మీద ఆశతో
# తల్లిని చంపిన దత్తత కొడుకు

**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం):**

మద్యానికి బానిసై, ఆస్తి ఆశతో దత్తత తల్లిని హ త్య చేసిన ఉదంతం కలకలం రేపిన సంఘటన సుల్తానాబాద్ మండలం కోమండ్లపల్లి గ్రామంలో జరిగింది. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం...మృతురాలు ఐలవేని భాగ్యమ్మ (64) సంతానం లేకపోవడం తో తన మ రిది కుమారుడైన ఐలవేని సాయిని దత్తత తీసు కుని ప్రేమతో పెంచింది. నాలుగు నెలల క్రితం ఆమె భర్త రాజయ్య మృతి చెంద డంతో భాగ్యమ్మ ఒంటరిగా జీవిస్తోంది. అయితే సాయి మద్యం బానిసగా మారి ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతుండటంతో ఆమె తరచూ మందలించే ది. దీనిని మనసులో పెట్టుకున్న సాయి, ఆమెను హత్య చేస్తే ఆస్తి తనకే వస్తుందనే దురాలో చనతో నేరానికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఆమెకు మ ద్యం తాగించి అనంతరం గొంతు నులిమి హత్య చేసినట్లు, పోలీసులకు అనుమానం రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటన స్థలాన్ని సీఐ సుబ్బారెడ్డి పరిశీలించి ద ర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలి..**
**ఏకగ్రీవ గ్రామాలకు రూ.10 లక్షల గ్రాంట్ హామీ**
**రఘునాథపాలెంలో రూ.2.5 కోట్ల బీటీ రోడ్డుకు శంకుస్థాపన**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు, మౌలిక వసతులు కల్పిస్తూ వ్యవసాయాన్ని లాభసా టిగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలంలో రాములుతండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు రూ.2.5 కోట్లతో చేపట్టిన బీటీ రో డ్డు నిర్మాణ పనులకు స్థానికసం స్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకం పూర్త యిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద నీళ్లు వదిలే కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా మూడో పంటకూ సాగునీరు అందించే అవకాశం కలు గుతుందని పేర్కొన్నారు.గ్రామాభి వృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని, ఏకగ్రీవంగా ఎన్ని కైన గ్రామాలకు రూ.10 లక్షల అ భివృద్ధి గ్రాంట్ అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గ్రామా ల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటుందని అన్నా రు.రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించిన మంత్రి, ఈ పంట ద్వారా మంచి ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర్ పంటలుగా కూరగాయలు, పప్పులు, పత్తి సాగు చేసుకునే వీలుందని వివరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్య వసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, రాములుతండా సర్పంచ్ బానోతు వెంకట్రాం, వివిధ శాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తు లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేయాలి





### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12.(నినాదం):**

ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'అటల్ పెన్షన్ యోజన' (APY) అమలులో జిల్లా 107 శాతం నమోదు సాధించినందుకు గాను, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ను కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం, జిల్లా అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి విజయవంతం

**నిర్మల్ ప్రతినిధి, (సోన్): జనవరి 12.(నినాదం):**

సోల్ మండలంలో నీ బొప్పారం గ్రామంలో ఇందూర్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం, ప్రపంచానికి స్వామి వివేకానంద ప్రేరణ, హిందూ సంస్కృతిని హిందూ ఐక్యత ను చాటిన మహనీయులు స్వామి వివేకానంద అన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో బొప్పారం వెల్మల్ గ్రామ సర్పంచ్ లు నరేష్, రాచకొండ సాగర్ లు, ఖండ కార్యవాహ చిన్నయ్య, స్వయంసేవకులు, బాలలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల్ని పరామర్శించిన
# ఎమ్మెల్యే రామారావు పటేల్





**నిర్మల్ ప్రతినిధి (భైంసా) జనవరి 12.(నినాదం):**

భైంసా మండలంలోని కోతలగాం గ్రామానికి చెందిన జాదవ్ పవన్ పటేల్, మాగాం గ్రామానికి చెందిన కొండ్రా శంకర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ . వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాల్ని పరామర్శించారు. మృతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారితో పాటు సర్పంచులు రాష్ట్ర కార్యదర్శి, మండల సంఘం అధ్యక్షులు పండిత్ పటేల్, కోతుల్గాం సర్పంచ్ సట్ల భూమేష్, మాగం సర్పంచ్ అప్పల రాకేష్ , బిజ్జూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్నారావ్, రాజశేఖర్, సాయి, తిరుపతి, శంకర్ , చందురెడ్డి, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.





# డీ–83 ఉపకాల్వకు మరమ్మత్తులు చేపట్టాలి
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్


**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 12 (నినాదం)**

ఎస్సారెస్పీ డీ–83 ఉపకాల్వ ఆర్.ఎస్.డీ 4 ను వెంటనే మరమ్మత్తులు చేపట్టి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు.కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిట్టచివరి గ్రామాలైన జాఫర్‌ఖాన్‌పేట, పెద్దరాతిపల్లి, ఇద్దులాపూర్ రైతులకు ఎస్సారెస్పీ సాగు నీరు అందడం లేదని, ఉపకాల్వకు మరమ్మత్తులు చేపట్టి, పిచ్చిమొక్కలను తొలగించి రెండోవిడుతలోనైనా నీళ్లు అందేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.స్వామి వివేక్‌పటేల్‌తో పాటు బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్‌నేత మరియు పలువురు రైతులున్నారు.

# రైస్‌మిల్లుల కోట్ల దోపిడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు
### అక్రమార్కులకు అండగా మంత్రి అండ దండలు

**మంథని,జనవరి12 (నినాదం)**

పేద ప్రజల కోసం ఉచిత రేషన్ బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఐకెపి పిఎసిఎస్ ల ద్వారా వడ్లను కొనుగోలు చేసి వడ్లను మిల్లింగ్ చేసి ఎఫ్ సి ఐకి బియ్యం అందించాల్సిన రైస్ మిల్లర్ యజమానులు సీఎంఆర్ ఎగరేత పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన మంథని డివిజన్ దళిత నాయకులు ఊట్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.రైస్ మిల్లుల్లో ఇంత భారీ స్థాయిలో దోపిడి జరుగుతున్న దోపిడీకి సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు చూసి నట్లు వ్యవహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన వారిని ఎవరు కాపాడుతున్నారో,ఎందుకు అట్టి ఎగవేతదారులపై ఇప్పటికీ సమగ్ర విచారణ కొనసాగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ అక్రమాలకు సహకరిస్తున్నట్లు అనిపిస్తోందని ఊట్ల శీను అన్నారు.ఇప్పటికైనా ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర సివిల్ సప్లై అధికారులను,పౌర సరఫరాల శాఖా మంత్రిని కూడా కలిసి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను స్పష్టం చేసారు



# నరాల సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**

తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ అధినేత నరాల సత్యనారాయణ జన్మదిన వేడుకలు గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ యూత్ నాయకులు జక్కుల రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రజల పక్షాన నిత్యం పోరాడుతున్న నరాల సత్యనారాయణ రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దురిశెట్టి




వినయ్, కౌటం అజయ్, బొట్ల రాంప్రసాద్, భూక్య కుమార్, కౌటం కోటేష్, వాసంపల్లి హర్షవర్ధన్, బాసాని కృష్ణ, చిరంజీవి, శివశంకర్ సిరంగి, చల్లూరి రఘు, దాసరి రవితేజ, బాలాజీ, చినరాజం, అబ్బు, నారాయణరెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ తుది ఓటర్ల జాబితా విడుదల
### 60 డివిజన్లలో 1.34 లక్షల మంది ఓటర్లు

**కొత్తగూడెం, జనవరి 12(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం నగరపాలక సంస్థ కు సంబంధించి మొత్తం 60 డివిజన్ల తుది ఓటర్ల జాబితాను సోమవారం అధికారికంగా విడుదల చేశారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 లోని సెక్షన్ 11, 12ల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ తుది జాబితాను ప్రచురించినట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. డివిజన్ వారీగా సిద్ధం చేసిన ఈ తుది ఓటర్ల జాబితా నగరపాలక సంస్థ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, అదనపు కలెక్టర్ కార్యాలయాలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**ఓటర్ల సంఖ్య ఇలా ఉంది...**

కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 1,34,775 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో మహిళా ఓటర్లు 70,314, పురుష ఓటర్లు 64,431, ఇతరులు 30 మంది ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ తుది ఓటర్ల జాబితా ఆధారంగానే రాబోయే నగరపాలక ఎన్నికల నిర్వహణ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సమాచారం కోసం సంబంధిత కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

# సర్పంచ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**కోదాడ,జనవరి12(నినాదం)**



అనంతగిరి మండలంలో సర్పంచ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పాలవరం తండా గ్రామ సర్పంచ్ భూక్య నారాయణ అన్నారు. ఒక గిరిజన బిడ్డగా అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఆయన ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలకు అభివృద్ధికి తప్పనిసరిగా తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం నారాయణను పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
13 జనవరి 2026



## పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించిన
# బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12.(నినాదం):**
నిర్మల్ పట్టణంలోని పట్టణంలోని ఈద్ గావ్, రాంనగర్, సోఫీనగర్ కాలనీల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు కాలనీలోని ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. కాలనీల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, డా. మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, తో పాటు పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు , పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వేళ జాగ్రత్తలు పాటించండి

**వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి**



**గోదావరిఖని, జనవరి 12 (నినాదం):**
సంక్రాంతి పండుగ సందర్భంగా ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. పండుగను దృష్టిలో ఉంచుకుని చోరీల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని, రాత్రివేళల్లో గస్తీని పెంచినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో భద్రపరచుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందిస్తే నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## ఈనెల 16న జిల్లాకు
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12.(నినాదం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 16 శుక్రవారం న నిర్మల్ జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు తెలిపారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వివరించారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



## ఈ దేశాన్ని మార్చేది,
# సమాజాన్ని నడిపేది యువతే

**కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్**

**జమ్మికుంట, జనవరి 12 (నినాదం)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12-1863 వ సంవత్సరంలో జన్మించాడు అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యులుగా చేరి సన్యాసం పుచ్చుకొని భారతదేశం యొక్క సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం అదేవిధంగా చికాగోలో జరిగిన సమావేశంలో వివేకనందుడు మాట్లాడినటువంటి మాటలకు ఆకర్షితులైనటువంటి ప్రజల యొక్క ఆకాంక్షను మేలుకొలుపుతూ ఉపన్యాసించడం కారణంగా ప్రపంచ దేశాలు ఈరోజు భారతీయ సంస్కృతిని కొనియాడుతున్నాయి అదే విధంగా ఈ దేశాన్ని మార్చేది ఈ సమాజన్ని నడిపేది యువతే అని ఈ మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని అన్నారు. లేచి రండి యువకులారా లక్ష్యం చేరేవరకు ఆగకండి అని విద్యార్థి అంటే పుస్తకంతో పరిమితమైన వాడు కాదు అని దేశ భవిష్యత్తు మోసె యోధుడని ఆనాడు వివేకనంద చెప్పాడు.. కానీ నేడు విద్య వ్యాపారం అవుతుంది ,యువతను దారి తప్పించే శక్తులు పెరుగుతున్నాయి , జాతీయ భవనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇలాంటి సమయంలో వివేకానందుని భావజాలంతో దేశభక్తితో విద్యార్థి సమస్యలపై పోరాడే ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని ఇనుప కండరాలు ఉక్కునరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పిన వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. నేడు విద్యార్థి పరిషత్ వేలాది మంది విద్యార్థులు నాగర్ కర్నూల్ నడిబొడ్డున నుండి మనం సంకల్పం తీసుకొని ప్రతి పల్లెకు ప్రతి గుండెకు మన సంస్కృతి సాంప్రదాయాలు చేరెలా చూడాలని అన్నారు. కావున దేశంలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వివేకానందుని యొక్క జీవిత చరిత్ర తెలుసుకొని అతని యొక్క అడుగుజాడల్లో నడిచి దేశం కోసం సమాజం కోసం పాటుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్ నగర కార్యదర్శి పాలిక నిరూప్ నాయకులు భోగం శశాంక్,అనిల్,SK ఆరిఫ్, చల్లురి రోహిత్,హైమద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీలో
# ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**ఎంపీడీవో హరిసింగ్ నాయక్**



**కోదాడ,జనవరి12(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న రెండవ విడత సీఎం కప్ టార్చ్ ర్యాలీలో మండలంలోని ప్రజా ప్రతినిధులు క్రీడాకారులు యువజనలు విద్యార్థులు ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీవో హరిసింగ్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించండి

**నూతన సర్పంచుల, సన్మాన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచన**





**చేవెళ్ల జనవరి 12 (నినాదం):**
నూతనంగా గెలుపొందిన సర్పంచులు, అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సినిమా ఆటోగ్రఫీ ఆర్& బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో శాసనసభ్యులు కాలే యాదయ్య ఏర్పాటుచేసిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినిమా ఆటోగ్రాఫీ ఆర్& బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ కి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నూతనంగా గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని, సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా, కృషి చేయాలని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, అన్నారు.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**30 యేండ్ల రాజకీయ ప్రస్థానం....**
**20 ఏండ్లు కాంగ్రెసులోనే**
**సీనియర్ నాయకుడు**
**పురం ప్రేమ్ చందర్ రావు**

**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం):**
30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో 20 ఏళ్ల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పురం ప్రేమ్ చందర్ రా వుకాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేస్తున్నానని అన్నా రు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో ని ఆర్యవైశ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన 30 ఏ ళ్ల రాజకీయ ప్రస్థానంలో దాదాపు 20 సంవత్స రా లు కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశానని తన రాజకీయ గురువు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుం ద రెడ్డి శిష్యుడుగా కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఎంపీ టీసీగా, స్కూల్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో డై రెక్టర్ తదితర పదవులు అనుభవించానని అన్నా రు. గతంలో కొన్ని సంవత్సరాలు విలేఖరిగా పని చేశానని అన్నారు. పది నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరానని తన వ్యక్తి గత కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రేమ్ చందర్ రావు స్ప ష్టం చేశారు.

# డాక్టర్ కావేరి గ్రంథాలయం నిర్మల్ లో వివేకానంద జయంతి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం):**
నిర్మల జిల్లా కేంద్రంలోని స్థానిక డా. కావేరీ గ్రంథాలయంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ పోలీస్ భీమేష్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అలాంటి యువత నేడు వ్యసనాలకు బానిసై తమ జీవిత లక్ష్యాల నుంచి దూరమవుతున్నారని అన్నారు. యువతను సరైన దిశలో నడిపించేందుకు స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ లైబ్రేరియన్ దీపక్ మాట్లాడుతూ, పాఠకుల్లో స్వామి వివేకానందలాగా వజ్రసంకల్పం, కఠోర శ్రమ, అచంచలమైన శ్రద్ధ ఉంటేనే ఆశించిన లక్ష్యాలు సాధ్యమవుతాయని తెలిపారు. స్వామి వివేకానందలోని ఆదర్శ గుణాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ భీమేష్, దీపక్, రాజమణి, మౌనిక, స్వామి, అరుణ్, గాయత్రి, అశోక్ తదితర పాఠకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుక

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 12.(నినాదం):**
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 54వ జన్మదిన వేడుకలను నియోజకవర్గం బాధ్యులు కూచాడి శ్రీహరి రావు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాని, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంభూపాల్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ నిర్మల్ నియోజకవర్గ బాధ్యులు కూచాడి శ్రీహరి రావు కేక్ కట్ చేసి సంతోషంగా నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ఉర్దూ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రియాంక గాంధీ చేస్తున్న పోరాటాలు, మహిళల హక్కులు, ప్రజా సమస్యలపై ఆమె చేస్తున్న కృషిని నాయకులు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సంక్షేమం కోసం పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్



సయ్యద్ అర్జుమాంద్ అలీ, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల**
**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు**
**పారదర్శకంగా తక్షణ పరిష్కారం**
**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు**
**స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి12.(నినాదం):**
సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



## బడంగ్‌పేట్ బంజారా భవన్‌కు రూ.2 కోట్ల నిధులు
# త్వరలో విడుదల

**కేఎల్ఆర్ మహేశ్వరం ఇంచార్జ్ హామీ**
**నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు**

**మహేశ్వరం జనవరి 12 (నినాదం)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ పరిధిలోని బంజారా సమాజానికి శాశ్వత సామాజిక కేంద్రంగా మారనున్న బంజారా భవన్ నిర్మాణానికి మంజూరైన రూ.2 కోట్ల నిధులను త్వరలో విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ మహేశ్వరం ఇంచార్జ్ భరోసా ఇచ్చారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా బంజారా కుటుంబాల ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కీలక విజ్ఞప్తిని అందజేశారు. ఈ సందర్భంగా బంజారా సమాజ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వ పరంగా బంజారా భవన్‌కు రూ.2 కోట్లు మంజూరైనప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనం బంజారా సమాజానికి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో కీలకమని, యువతకు శిక్షణా కేంద్రంగా కూడా ఉపయోగపడే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. దీనిపై స్పందించిన కేఎల్ఆర్ మహేశ్వరం ఇంచార్జ్, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదలయ్యేలా అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. బంజారా భవన్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమయ్యేలా తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశీల రాజ్, శ్రీ లకావత్ సిల్మా నాయక్, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు. బంజారా భవన్ నిర్మాణంతో బడంగ్‌పేట్ ప్రాంతంలోని బంజారా కుటుంబాలకు ఒక శాశ్వత వేదిక లభించనుందని, ఇది సమాజ ఐక్యతకు మరియు అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఇండ్లు అప్పగించకపోతే ఇక తీవ్ర ఉద్యమమే



**బిఆర్ఎస్ హయాంలో కోట్లతో 560 ఇళ్ల నిర్మాణం**
**కలెక్టర్ సమక్షంలో నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక**
**మౌలిక వసతులు కల్పించలేని దుస్థితిలో**
**ఉత్తమ దంపతులు**
**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ,జనవరి 12(నినాదం):**
2023లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన 100 కోట్ల రూపాయల నిధులతో కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో తన హయాంలో నిర్మించిన 560 డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.. సోమవారం వందలాదిమంది బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణకు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ.. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్డీవో నేతృత్వంలో సీసీ కెమెరాల మధ్య 560 మందిలబ్ధిదారులను అర్హతను దృష్టిలో ఉంచుకొని ని ష్పక్షపాతంగా ఎంపిక చేశామన్నారు.. దీంతోపాటు ఇండ్ల సమీపంలో హెల్త్ సెంటర్ ,మిషన్ భగీరథ పైప్లైన్లు కూడా వేయించామని ఇక ఇండ్లకు విద్యుత్తు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయించాల్సిన పరిస్థితిలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్తో గృహ ప్రవేశాలు నిలిచిపోయాయన్నారు.. 50 లక్షలతో ఇండ్లకు విద్యుత్తు డ్రైనేజీ వ్యవస్థ కల్పిస్తే నిరుపేద లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకుని వెసులుబాటు ఉందని అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న మంత్రి ఉత్తం పద్మావతి దంపతులు 50 లక్షల రూపాయల నిధులు కేటాయించకపోవడం లబ్ధిదారులపై వారికున్న ప్రేమాభిమానాలను స్పష్టం చేస్తుందని విమర్శించారు.... ఇలా కొంత కాలం గడిస్తే నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకునే పరిస్తితి ఉందని... తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్తు తాగునీరు డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామన్నారు.



ఈ అంశంపై కలెక్టర్ ను కూడా కలుస్తామన్నారు.. .. కాగా బాలాజీ నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్టు ఆర్డీవో సూర్యనారాయణ స్పష్టం చేశారు.. త్వరలో మంజూరైన నిధులతో వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్ళను అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ ధర్నాలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్.. సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు మాజీ కౌన్సిలర్లు మామిడి రామారావు మేదర లలిత చింతల నాగేశ్వరరావు అలవాల వెంకట్ కర్ల సుందర్ బాబు చీమ శ్రీనివాసరావు గొర్రె రాజేష్ ఇమ్రాన్ అబ్బు ఉపేందర్ చలిగంటి వెంకట్ మల్లయ్య గౌడ్ శ్రీనివాస్ అభి లబ్ధిదారులు పాల్గొన్నారు

నినాదం
మంగళవారం
13 జనవరి 2026
ninadam.in

# జనామోదమైన కథనాలకు ప్రతీక నినాదం

## నికార్సైన జర్నలిజానికి చిరునామా నినాదం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, డిఎస్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**జవహర్ నగర్, జనవరి 12 (నినాదం):** నికార్సైన జర్నలిజానికి చిరునామాగా నినాదం పత్రిక నిలుస్తుందని, జనామోదమైన కథనాలకు, రచనలకు వ్యాసాలకు నినాదమే ఒక జనామోదం లాగా పరిగణించబడుతుందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతలు నిర్వహించుకుంటూ పోతూ సమ సమాజ స్థాపన, సాంఘిక అభివృద్ధి పేదల పట్ల ప్రేమ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి పట్టుదల తదితర సులక్షణాలను కలిగి ఉండాలని తెలిపారు. నికార్సైన జర్నలిజానికి చిరునామాగా మారిన నినాదం పత్రిక 2026 క్యాలెండర్ ను నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీ లోని స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం పరిధిలో జవహర్ నగర్ పుర ప్రముఖులు సీనియర్ నాయకుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమస్య సందర్భం ఏదైనా అందులో వాస్తవాలు తెలియాలంటే ప్రతి ఒక్కరూ పత్రికలు చదవాలని పత్రికలలోని కథనాలు వార్త, వార్త శైలి సంఘటనలు వార్తలోని భాష, స్థానికులు మాట్లాడే యాస తదితర విషయాలు, పత్రికల్లో పొందుపరిచి, స్థానికులకు అర్థమయ్యే భాషల్లో వివరించాలని తెలిపారు.



ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు పత్రికలు, విలేకరులు కృషి చేయాలని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల మధ్య ప్రజల కోసం కృషి చేసే పత్రికల కృషిని వెలకట్టలేమన్నారు. అనంతరం డిఎస్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తల విషయంలో విలేకరులు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్ని ప్రధాన పత్రికలతో పాటు పోటీ పడుతూ నినాదం ముందుకు సాగుతుందడం శుభసూచకమన్నారు. ప్రజలు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి దశలో ప్రయాణించి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా నినాదం పత్రికా టీం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సీనియర్ నాయకులు వెంకట్ నరసయ్య, మూల సోమయ్య గౌడ్, బొల్ల పద్మారావు, నాగేష్ రజక, శేఖర్ గుప్తా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ నరేష్, గజ్జెల రామచందర్, సీనియర్ జర్నలిస్టులు పందిరి శ్రీనివాసులు, మహంకాళి బిక్షపతి, దినేష్, నరసింహా, తూటి శ్రీనివాసు, లక్ష్మణ్, మధు గౌడ్, సత్యనారాయణ, పంబోజు గంగాధర్, శ్రీధర్, గౌరీ శంకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 12 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పై సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఎలక్టోరల్ వార్డుల వారీగా ఫైనల్ పబ్లికేషన్ ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన ప్రక్రియ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రస్తుతం 79 నియోజకవర్గాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా



నిర్మిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాస నిర్మాణం, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా, సైన్స్ ఫెయిర్స్ లో ప్రతిభ చాటేలా, క్రీడా, తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోనే ఈ పాఠశాలలను ప్రారంభించేలా భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ పాఠశాలల నిర్మాణంపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు 6 యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు అయ్యాయని, అందులో మూడు పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగినదని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ పూర్తయిందని వివరించారు. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఫైనల్ ఎలక్టోరల్ జాబితా పబ్లికేషన్ పూర్తిచేసి, ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్, డిపిఓ సురేష్ మోహన్, పిడి మెప్మా వెంకట సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 12(నినాదం)** వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాం తి ముగ్గుల పోటీలు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి సతీసమేతంగా, సోమవారం ఏదులాపురంలోని సాయి ప్రభాత్ నగర్ లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమ తులను ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రధానం చేశారు.ఈ సంద ర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా సిరిసంప దలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలు నవ్వుతూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలు పాల్గొన్నారని, ప్రతి ముగ్గు ఒకటికి మించి ఒకటి అద్భుతంగా ఉన్నాయని మంత్రి ప్రశంసించారు. రోడ్డు భద్రత, ఆడపిల్లల రక్షణ, రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికీ తెలియజేసేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకు చాలా సంతోషం కలుగుతుందని అన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిస్వార్థంగా ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ... అనేక ఆలోచ నలతో ముగ్గుల పోటీల్లో మహిళ లు ముగ్గులు వేసారని, సేవ్ ది గర్ల్ చైల్డ్, త్రాగి వాహనాలు నడపరాదు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, దేశ ఆర్మీ మొదలగు వైవిధ్యమైన కాన్సెప్ట్ లతో ముగ్గు లు వేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మద్దు లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరి నాథ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీ ల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా మార్చగానే సరిపోదు.. ఆలోచన మారాలి

## ఐదేళ్లలో 16 మంది కమిషనర్లు మారడం దేశ చరిత్రలో లేదు: మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి జనవరి 12 నినాదం** గడిచిన ఐదేళ్లలో జగిత్యాల మున్సిపాలిటీ 16 మంది మున్సిపల్ కమిషనర్లను మార్చారని ఇందులో ఎనిమిది మంది జైలు పాలు కావడం దేశ చరిత్రలోనే లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్లో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకర మన్నారుజగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడానికి..అవకాశం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాల పై చర్యలు చేపట్టడం మునిసిపల్ అధికారుల బాధ్యతనా.. కాదా అని ప్రశ్నించారు.మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోర్టు మున్సిపల్ అధికారులకు సూచించినా చర్యలు లేవు. అన్నారుసెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన బాధ్యతమున్సిపల్ అధికారులకు ఉందా లేదా. ప్రశ్నించారుఅక్టోబర్ 14న కలెక్టర్ కు లేఖా రాయడంతో29 నవంబర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన..అనుమతులకు భిన్నంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు సీ ఏం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు ప్రభుత్వం మారిన తర్వాత కూడా మార్పు రాకపోవడంతో



అధికారుల బాధ్యతరాహిత్యం ప్రభావం ప్రభుత్వం పై పడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ కింద జగిత్యాల పట్టణానికి నిధులు మంజూరు చేసిందన్నారు ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్ళే 60 ఫీట్ల రోడ్డుకు కనీసం 60 మార్కింగ్ కూడా ఇవ్వలేదన్నారు ధర్మ సముద్రం నుండి వచ్చే నీరు ఓవర్ఫ్లో అయి చింతకుంట కు చేరుతుందన్నారు వంతెన నిర్మాణం చేస్తే మినహా రోడ్డు నిలిచే పరిస్థితి లేదు. మున్సిపల్ అధికారులు 3.60 కోట్లు బీటీ రోడ్డు వేస్తున్నట్లు అంచనా రూపొందించడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు అధికారులు సి సి రోడ్డు వేసే చోట.. బీ టి రోడ్డు వేస్తున్నారు.. బీ టి రోడ్డు వేసే చోట సీ సీ రోడ్డు వేస్తున్నారు.మున్సిపల్ నోడల్ ఏజెన్సీ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకోవాలన్నారు ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు లో నడి రోడ్డు పై నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారులకు కళ్ళు కనపడుతలేవా...దీనికి టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులు.. కాదా అని నిలదీశారన్నారు జగిత్యాల లో అభివృద్ధి పనులకు గతంలో ఐ డి ఎఫ్ సి నుండి, టీయు ఐ డి ఎఫ్ సి నుండి నిధులు మంజూరయ్యాయి. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జగిత్యాల పట్టణానికి నగర బాట లో నిధులు ఇచ్చారన్నారు.ప్రభుత్వం సాధారణ నిధులతో చేపట్టేందుకు వీలు లేని పనుల కోసం స్పెషల్ గ్రాంట్ మంజూరు చేస్తుంది.ప్రభుత్వానికి గుర్తింపు తీసుకొచే పనులను కలెక్టర్ దృష్టి సారించి, పరిశీలించాలన్నారు రోడ్డు పై నిర్మాణాలు చేపడుతుంటేఅధికారులు నిద్ర పోతున్నారా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు పరిశీలించి రోడ్డు ప్రాధాన్యత గుర్తించాలి. అనుమతులకు భిన్నంగా ఉన్న వాటిని తొలగించి,,60 ఫీట్ల రోడ్డు ఉపయోగంలోకి తీసుకురావాలి. 16 మంది కమిషనర్లు మారిన తర్వాత కూడా కమిషనర్ బాధ్యత గా వ్యవహరించకపోతే ఎలా అని నిలదీశారు. రోడ్డు 60 ఫీట్లు ఉంటే, కనీసం 40 ఫీట్ల రోడ్డు వేయాల్సి ఉండగా సీ సీ రోడ్డు 21 ఫీట్లు వేశారు..వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదన చేయాలి. రోడ్డు నిర్మాణం కోసం స్పెషల్ గ్రాంట్ నిధులు10 కోట్లు కేటాయించాలి. జగిత్యాల పట్టణానికి యావరు రోడ్డు.. ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు ప్రధానమైనవి.. అనుమతులకు భిన్నంగా నిర్మాణం చేపట్టిన వాటిని తొలగించడంతో పాటు, అధికారులకు చర్యలు తీసుకోవాలన్నారు ఐదేళ్ల మున్సిపల్ పాలన చూసినంజెండా మార్చగానే సరిపోదు. పాలకుల ఆలోచన విధానం మారాలి.. నిబంధనలకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాలు తొలిగించి, చర్యలు చేపట్టాలి..అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## నటిగా కష్టపడుతూనే ఉంటా

"గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరిచిపోలేని పండగ విజయాన్ని అందుకున్నా. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు'తో మరోసారి ప్రేక్షకుల మనసుల్ని దోచుకుంటాననే నమ్మకముంది" అంటోంది నటి మీనాక్షి చౌదరి. "ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఆసక్తికర కథతో రూపొందిన చిత్రమిది. దీంట్లో నా పాత్ర పేరు చారులత. నేనిలాంటి పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడం ఇదే తొలిసారి. నా గత సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' కామెడీగా ఉన్నా.. నా పాత్ర కాస్త సీరియస్‌గానే ఉంటుంది. చిత్ర పరిశ్రమలో మనం స్థిర పడిపోయాం అని అనుకోవడానికి ఏం ఉండదు. నా దృష్టిలో సినీ ప్రయాణం అనేది ముగింపు లేని పరుగు పందెమే చేతిలో నిత్యం పని ఉండాలంటే విభిన్న పాత్రలు చేస్తూ నిర్విరామంగా పరిగెడుతూనే ఉండాలి. ఇంతమంది ఉన్న ఈ పరిశ్రమలో మనకే అవకాశాలు రావాలంటే.. వాళ్ల చిత్రాలకు మనం ఉండటం వల్ల ఏదోక ఉపయోగం ఉంటుందని దర్శక నిర్మాతలు నమ్మగలగాలి. దీనికోసం నటిగా నేను వందశాతం కష్టపడుతుంటా.

# తెలుగు తెరపై సంక్రాంతి సందడి

## రాజాసాబ్‌తో మొదలైన వసూళ్ల జోరు

సంక్రాంతి పండగకు వచ్చే ప్రతి సినిమానీ ప్రేక్షకులు ఆదరిస్తారనే ఓ భరోసా పరిశ్రమలో కనిపిస్తుంటుంది. అందుకే పండగే లక్ష్యంగా పలు సినిమాలు తెరకెక్కుతూ ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఈసారి పండగకు ప్రేక్షకుల ముందుకొస్తున్న తెలుగు సినిమాలు... ఐదు. వాటిలో అగ్ర కథానాయకుల సినిమాలున్నాయి, యువ తారల సినిమాలూ ఉన్నాయి. వీటన్నిటి థియేట్రికల్ వ్యాపార లావాదేవీల విలువ రూ.600 కోట్లు పైమాటే అనేది పరిశ్రమ వర్గాల లెక్క. ఇదివరకు ఏ సీజన్‌లోనూ ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరగలేదు. ఈ సినీ సంక్రాంతి ఎంత తిరిగి రాబట్టుకుంటుందో కానీ... ప్రేక్షకుల్లో ఉత్సాహం మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలంగాణలో ముందస్తు ప్రదర్శనలు లేకపోయినా, తొలి ఆట తర్వాత మిశ్రమ స్పందన వచ్చినా 'ది రాజాసాబ్' తొలి రోజు వసూళ్లు అదిరి పోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ మేనియాకి తగ్గట్టుగానే తొలి రోజూ రూ.112 కోట్లు వసూళ్లు వచ్చాయని నిర్మాత తెలిపారు. రెండో రోజూ స్థిరమైన వసూళ్లతో సినిమా థియేటర్లని కళకళలాడిరచింది. సినిమాకి మిశ్రమ స్పందన లభించిన తర్వాత చిత్రబృందం వెంటనే స్పందించి, కొన్ని కొత్త సన్నివేశాల్ని జోడిస్తూ అనవసరమైన సన్నివేశాల్ని తొలగించి సినిమాకి వేగం పెరిగేలా చేసింది. అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా ఇప్పటికే 2 మిలియన్ డాలర్ల మార్క్‌ని అధిగమించింది. ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనల తోనే విడుదలైన చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాకీ అదిరిపోయే ప్రారంభం దక్కింది. అమెరికాలో ప్రీమియర్ షోలతోనే ఈ సినిమా మిలియన్ డాలర్ మార్క్‌కి చేరువైపోయింది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన సినిమా కావడం, విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న అనిల్ రావిపూడి దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటైన ప్రారంభ వసూళ్లతోనే ఈ సినిమా ప్రదర్శితమవుతోంది. ఈసారి విడుదలవుతున్న ప్రతి సినిమా కూడా వినోదానికి గ్యారెంటీ అన్నట్టుగా ఊరించాయి. అన్ని సినిమాలూ కుటుంబ వినోదంతో రూపొందిన సినిమాలు కావడమే అందుకు కారణం.13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', అదే రోజున శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటి ప్రచార చిత్రాలు వినోదంతో ఊరిస్తున్నాయి. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ మూడు సినిమాలు పరిమిత వ్యయంతో రూపొందినవే. అయితే పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదినీ అలరించే వినోదంతో వచ్చిన చిన్న సినిమాలూ గతంలో ఘన విజయాల్ని అందుకున్నాయి. అందుకే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి పండగ సినిమాపైనా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి.









## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787